నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## విలేకరులు కావలెను
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..
మణుగూరు టౌన్, దుమ్ముగూడెం, అశ్వారావుపేట రూరల్‌లో
నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.
జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




ఆదివారం 26, జనవరి 2025 8 పేజీలు




- ప్రజా ఉద్యమాలే ఊపిరిగా నిలిచి...
- పోరాట యోధుడిని కోల్పోయిన సిపిఎం
- ఐలయ్య మరణ వార్తతో విస్తుపోయిన ప్రజానీకం
- ఐలయ్య పోరాట ఫలితమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు
- 40 ఎకరాల భూమి కొనుగోలు చేసిన ప్రభుత్వం
- సంతాపం ప్రకటించిన పలువురు

# పేద ప్రజల గొంతుక మూగబోయింది

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పేద ప్రజల గొంతుక మూగపోయింది....ఒక పోరాట యోధుడిని సిపిఎం పార్టీ కోల్పోయింది.... ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకొని పేద బడుగు బలహీన వర్గ ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమించిన పోరాట యోధుడు కాసాని ఐలయ్య గుండె పోటుతో శనివారం మృతి చెందారు. అయన మరణం సిపిఎం పార్టీకే కాకుండా ఉద్యమాలకు సైతం తీరని నష్టం జరిగింది.పోలీస్ కేసులకు,లాఠీ దెబ్బలకు భయపడకుండా పేదప్రజల హక్కుల సాధన కోసం అనేక దఫాలు పోరాటాలు నిర్వహించారు. అలాగే అనేక పోలీస్ కేసులు కూడా నమోదు అయినప్పటికీ ఆయన పోరాటాలకు వెనకడుగు వేయలేదు. ప్రజలహక్కుల సాధనే తన ఊపిరి అని ఎర్ర జెండా చేతబూని ఉద్యమించారు. కొత్తగూడెం ప్రాంతంలో సిపిఎం పార్టీ అంటేనే ఐలయ్య, ఐలయ్య అంటేనే సిపిఎం పార్టీ అన్న విధంగా చేతపట్టిన ఎర్ర జెండా అయన మరణిం చేవరకు కిందికి దించలేదు. అదే ఆయనలో ఉన్న పోరాటపటిమ అందరికి స్ఫూర్తినిచ్చింది. 2లో..

## నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



- ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం
- పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలి
- ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

7లో

## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం




- పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ
- శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ

7లో

## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్





ఖమ్మం సూర్య బ్యూరో : జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. శ్రీసుధా, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం సాయంత్రం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ చేరుకున్న న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## నేటి నుంచి నాలుగు పథకాల ప్రారంభం

రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు నూతన పథకాల అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం ఆమె నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు.



2లో

# పేద ప్రజల గొంతుక మూగపోయింది





మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే ఇండ్లు లేని పేద ప్రజలకు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ సుమారు 15 యేండ్ల క్రితం పోరాటాలు నిర్వహించి సంక్రాతి పర్వదినం రోజున జైల్లోనే ఉన్నారు.అయన మరణం సైతం సంక్రాంతి పర్వదినం అనంతరం జరగడం కూడా చెప్పుకోదగిన విషయం.

### కాసాని ఐలయ్య జీవితం లో ముఖ్యమైన కొన్ని విషయాలు..

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గందేపల్లి గ్రామంలో 1950 జూలై 8వ తేదీన కాసాని భూమమ్మ, మల్లయ్య దంపతులకు జన్మించారు. గంగాదేవి పల్లి సంఘం గ్రామాల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి కాజీపేట లో పియుసిని మేనమామ ఇంటి వద్ద నుండి అభ్యసించాడు. అనంతరం 1970 సంవత్సరంలో వరంగల్ జిల్లాలో ఓంకార్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని సీపీఎం పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది.1971 వ సంవత్సరం తన మేనమామ కూతురు లక్ష్మితో వివాహం జరిగింది. ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూనే 1974 మార్చి 31వ తేదీన ప్రస్తుత కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రెడ్డిపాలెం గ్రామానికి బ్రతుకుతెరువు కోసం రావడం జరిగింది . గంగదేవిపల్లిలో అమ్ముకున్న భూమికి ఇక్కడ పదిహేను ఎకరాలు కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకున్నారు . ఐలయ్య తండ్రి మల్లయ్య వారి కుటుంబ సభ్యులందరూ ఇక్కడే వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని కొనసాగించుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో ఇక్కడ జరుగుతున్న వడ్డీ వసూళ్లు, దోపిడీలు ప్రజల ఇబ్బందులు కూలీ ఇవ్వకుండా వెట్టి చాకిరి తో ఇబ్బంది పడుతున్న ప్రజల్ని ఆదుకొనటానికి కుటుంబం నుండి బయటకు వచ్చి ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ ప్రజల్ని చైతన్యం చేసే క్రమం 1978 దాకా కొనసాగించారు. 1978లో పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా వచ్చి ఒకవైపు తన భార్య లక్ష్మిని పిల్లల్ని తన సైకిల్ పై ఎక్కించుకొని ఊరూరు తిరుగుతూ ప్రజల్ని ఐక్యం చేస్తూ, చైతన్యాన్ని నింపుతు వర్గ పోరాటాలు కొనసాగిస్తూ కూలిపోరాటాలని పెద్ద ఎత్తున కొనసాగించి విజయం సాధించారు. అనంతరం పంచాయతీ ఎన్నికల్లో 1981 లో పోటీ చేసి సర్పంచ్ గా విజయం సాధించారు. అప్పటినుండి 2001 వరకు 20 సంవత్సరాలు పాటు సర్పంచ్ గా గెలుపొందుతూనే వచ్చారు. ఈ క్రమంలో సీపీఎం పార్టీ నిర్వహించిన కూలిపోరాటాలకు రైతాంగ పోరాటాలకు ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పాల్వంచ నుంచి ఏన్కూర్ వరకు సుమారు 8000 ఇళ్ల స్థలాలు పేదలకు ఇప్పించిన చరిత్ర ఉంది. అదేవిధంగా తునికాకు కట్ట రేటు కోసం 19 ఆర్గనైజ్ చేస్తూ పెద్ద పోరాటాన్ని కొనసాగించిన చరిత్ర ఉంది. వ్యవసాయ కూలీ పోరాటాల్లో తన భూమిలో వ్యవసాయ కూలీలకు అధిక రేటు ఇచ్చి మిగతా కూలీలకి మిగతా కూలీలకి రేటు పెంచాలని పోరాటాలు కొనసాగించారు. ఈ క్రమంలో 23 సార్లు జైలుకి వెళ్లారు. ఒకవైపు ప్రజా ఉద్యమంలో కొనసాగుతూనే తన కుటుంబాన్ని సైతం ప్రజా ఉద్యమానికి అంకితం ఇచ్చిన మహానేత. కాసాని ఐలయ్య భార్య లక్ష్మి2017 మే 4 గుండెపోటుతో మరణించారు. భార్య మరణించిన ప్రజా పోరాటాలను వీడలేదు. వారికి కుమారుడు లెనిన్,



కోడలు పావని,కుమార్తె జ్యోతి అల్లుడు కృష్ణ ఉన్నారు.గత పది సంవత్సరాల నుండి అనారోగ్యానికి గురైనప్పటికీ నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారు చివరి వరకు సిపిఎం పార్టీ ఎర్రజెండా విడవకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి మహెూన్నత నాయ కుడు కాసాని. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్న సమయంలో హార్ట్ స్ట్రోక్ వచ్చి హఠాత్ మరణానికి గురయ్యారు. మరణ వార్త విన్న వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రముఖ నాయకులు అన్ని వర్గాల ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. నేటి కాలంలో మంచి నాయకుడిని కోల్పోయామని భావనతో బరువైన గుండెతో కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి కొత్తగూడెం సిపిఎం ఆఫీస్ వద్ద కాసాని భౌతిక కాయాన్ని ఉంచారు.రాజకీయ నేతలు, శ్రేయోభిలాషులు,పట్టణ ప్రముఖులు అయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం కాసాని స్వగ్రామమైన సుజాతనగర్ కు అయన భౌతిక కాయాన్ని తరలించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సుజాతనగర్ మండల కేంద్రంలో సంతాప సభ నిర్వహించను న్నారు. అనంతరం అంత్యక్రియలు చేపట్టనున్నారు. ఈ అంత్యక్రియల్లో





అన్ని వర్గాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ,శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చింది.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులను ప్రకటించిన యాజమాన్యం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు.మొల్ల చిన్నయ్య ( ఇ,యం) జె.కె.5.ఓ.సి (ఏరియా ఉత్తమ అధికారి)కే.రవీంద్ర బాబు - ఎలక్ట్రీషియన్ - జె.కె.5.ఓ.సి. (ఉత్తమ సింగరేణియన్) వీరిని కొత్తగూడెంలోనిప్రకాశం స్టేడియం నందు సెంట్రల్ ఫంక్షన్ లో సన్మానము చేయబడును. కొచెర్ల ప్రభాకర్ - ఇ.పి. ఆపరేటర్- జె.కె.5.ఓ.సి. (ఉత్తమ ఉద్యోగి),ముదుసు నరసయ్య - అసిస్టెంట్ చైన్ మెన్, జె.కె.5.ఓ.సి. (ఉత్తమ ఉద్యోగి),గుగులోత్ అనిల్ హెడ్ ఓవర్ మ్యాన్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి),షేక్ సర్వర్ యం.వి. డ్రైవర్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి), తమ ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక 24 ఏరియా లోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు నిర్వహించబడే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానం చేయనున్నారు. కావున ఉద్యోగులంత వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని జిఎం తెలియజేశారు.

# జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణ చందర్ రావు



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన లయన్ కోనేరు పూర్ణచందర్రావు (పెద్దబాబు)శనివారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకేతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు,కొత్తగూడెం క్లబ్ మాజీ కార్యదర్శి వాసిరెడ్డి రమేష్ బాబు , పాల్గొన్నారు.

# నేటి నుంచి నాలుగు పథకాల ప్రారంభం



గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇళ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో నాలుగు పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణీత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. ఆదివారం ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే వారిని వెంటనే జాబితాలో చేర్చాలన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మఇళ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో, వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజాప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. పథకాల ప్రారంభానికి ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆ పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల అమలు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జూతేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. నూతనంగా 45,332 రేషన్ కార్డు దరఖాస్తులు, 38,369 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు, 1121 రైతు భరోసా దరఖాస్తులు, 15,672 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు మొత్తం 1,00,494 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నూతన పథకాల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ ఆదేశాలతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి , వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కూతురు అదృశ్యంపై కేసు నమోదు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన తల్లి కూతురు అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు శనివారం ఎస్సై శివరామకృష్ణ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మద్దుకూరు గ్రామానికి చెందిన ఏసుమనిని కొత్తగూడెంకు చెందిన శివతో వివాహం జరిగింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఏసుమని భర్త శివ మూడేళ్ల క్రితం మృతి చెందాడు. 9 ఏళ్ల పెద్ద కూమార్తే శివ కుటుంబ సభ్యుల వద్ద ఉంటుంది. ఆరేళ్ల వయసు ఉన్న చిన్న కుమార్తె ఏసుమని వద్దనే ఉంటుంది. ఈనెల మూడవ తేదీన ఏసుమని తన చిన్న కూతుర్ని తీసుకొని పనికోసం మణుగూరు వెళ్ళింది. తిరిగి ఇంతవరకు ఇంటికి రాలేదు. దీంతో ఎక్కడ వెతికిన కనిపించకపోవడంతో ఏసుమని తల్లి కాకిరాల మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్ టియుసి విజయం తథ్యం

**సంక్షేమం, వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడమే లక్ష్యంగా అడుగులు**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** – ఐటిసి కర్మాగారంలో ఈనెల 31న జరగనున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్ టియుసి మిత్రపక్షాల యూనియన్ గెలుపు తథ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదేం వీరయ్య అన్నారు. మండలంలోని సారపాక పట్టణంలో ఐఎన్ టియుసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేటీపీఎస్, పేపర్ కర్మాగారం, సింగరేణి, భారజల కేంద్రం, బిటిపిఎస్ పలు పరిశ్రమలో పని చేస్తున్నటువంటి కార్మికులకు వైద్యం కోసం ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు త్వరలో పునాదులు వేసి నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలకు అందుబాటులో తెచ్చేందుకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని త్వరలో ఆ కార్యచరణ రూపు దాల్చుతుందని అన్నారు. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికలలో,కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేయటమే కాకుండా ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అనుసంధానంగా ఉన్న ఐఎన్ టియుసి యూనియన్ సంబంధించిన నాయకులు గెలవడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో ఐటీసీలోని ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో కూడా ఐఎన్టియుసి యూనియన్ గెలిపించాలని కోరారు. కార్మికులకు సంక్షేమం, మెరుగైన వేతనం, ఉద్యోగ భద్రత వంటి సదుపాయాలు కల్పించే బాధ్యత ఐఎన్టీయూసీ యూనియన్ చేపడుతుందని అందుకు పూర్తి మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యేగా తాను కూడా అండగా ఉంటానన్నారు. ఐ టి సి లో ఏడు మెరుగైన వేతన ఒప్పందాలు అమలు చేసిన ఘనత ఐఎన్ టియుసికి ఉన్నదని అదేవిధంగా 14వ వేతన ఒప్పందం కూడా ఐఎన్టియుసి గెలుపుతో సాధ్యమవుతుందని ప్రతి ఐఎన్టియుసి కార్మికుడు శక్తిని మించి పనిచేస్తూ గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని ఎలాంటి తారతమ్యాలకు, విద్వేషాలకు, వెళ్లకుండా ఐఎన్టియుసి గుర్తు త్రాసు గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదేం వీరయ్య మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన ఐటీసీ కర్మాగారం లో జరగబోయే ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టియుసి గెలుపు ఖాయమని, కార్మికులందరూ విజయోత్సవానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. సంక్షేమ ఫలాలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను ముందుకు వెళ్తుందని అదే స్ఫూర్తితో పేపర్ కర్మాగారంలో కార్మికుల అభివృద్ధి కోసం వారికి అందే సంక్షేమ ఫలాల కోసం నిరంతరం వారి పక్షాన నిలబడే ఐఎన్టియుసి యూనియన్ తప్పకుండా గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభానికి వచ్చిన కార్మికులను చూస్తేనే విజయంపై అంచనా వెయ్యవచ్చునని ఎలాంటి అధైర్య పడవద్దని గెలుపు ఖాయమన్నారు. సుమారు 1253 ఓట్లు ఉండగా అందులో 750 ఓట్లు పైగా ఐఎన్ టియుసి కి పడేవిధంగా పక్క ప్రణాళికతో అడుగులు వేయాలని అన్నారు. ఐఎన్ టియుసి గెలిపిస్తే అభివృద్ధిని చేసి చూపించడంలో తాను అండగా ఉంటానన్నారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఐఎన్టియుసి గెలుపును ఎవరు అడ్డుకోలేరని కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి నాడు స్వర్గీయ సీతయ్య నుండి ప్రారంభమైన నాటినుండి ఐఎన్టీయూసీ ఉన్నంతవరకు మంచి వేతన ఒప్పందాలే అమలు చేసిన చరిత్ర తమకుందన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుతో కార్మికులకు వైద్య సేవలు అందించడంలో ఐఎన్టీయూసీ యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. తమ యూనియన్ పై తనపై కొందరు అసత్య ప్రసారాలు చేయటం ఆశాస్పదంగా ఉందన్నారు. ఐటీసీలో పలుపు కాంట్రాక్టర్ నుండి మరికొన్ని కాంట్రాక్టర్లు అనుభవిస్తూ స్థలాలు ఆక్రమిస్తూ అతి తక్కువ టైంలోనే ధనవంతులుగా చలామణి అవుతూ డబ్బుతో ఎన్నికలు గెలవాలని తహతహలాడుతున్నాడని అలాంటి వ్యక్తులు ఐటిసి ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో గెలిపిస్తే కార్మికులకు కన్నీళ్లు తప్ప ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావని గుర్తు చేశారు. ఐ టి సి విస్తరణలో బదిలీ కార్మికుల సీనియర్టి ప్రకారం పర్మినెంట్ చేస్తూ ఒక చిత్తశుద్ధితో ఐఎన్టీయూసీ యూనియన్ పని చేస్తుందని గుర్తు చేశారు. ప్రత్యర్థులకు ఖబర్దార్ అంటూ తనపై ఐఎన్టీయూసీ నాయకులపై యూనియన్ పై ఎలాంటి అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం అతిథులకు సెలవాలతో సత్కరించి కార్యాలయం ప్రారంభానికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు గోనే దారుగా, రాష్ట్ర నాయకులు త్యాగరాజు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జలీల్ ఖాన్, ఐ ఎన్టి యు సి అధ్యక్షులు గోనె రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోనె రేణుక, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చెన్నం ప్రసాద్ ,భజన సతీష్, మంద నాగరాజు, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్, బాదం రమేష్ రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, ఐఎన్ టియుసి యూనియన్ నాయకులు మిత్రపక్షాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి





**ఐటీడీఏ,ఏపీవో డెవి డ్ రాజ్..**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)**– 76 వ, ఘణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో నిర్వహించే వేడుకలు ఘనంగా నిర్వహించాలని,సంబంధిత అధికారులకు అప్పగించిన పనుల బాధ్యత ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి విజయవంతం చెయ్యాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు సంబంధిత యూనిట్ అధికారులతో కలిసి, ఈనెల 26 న నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులు, సిబ్బంది చేయవలసిన పనుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చే అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ అధికారికి ఎటువంటి బాధ్యతలు అప్పగించారో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అతిథులను స్వాగతం పలికే దగ్గర నుండి కార్యక్రమం అయిపోయే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా అతిథులకు, అధికారులకు, విద్యార్థిని, విద్యార్థులకు కూర్చోవడానికి సరైన సీట్లు ఏర్పాటు చేయాలని, స్టేజ్ డెకరేషన్, మంచినీటి సౌకర్యంతో పాటు పత్రికా విలేకరులకు ప్రత్యేక మైన సీటింగ్ అరేంజ్మెంట్, అదేవిధంగా పరిసరాలు ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉండే విధంగా వారికి అప్పగించిన పనులను సంబంధిత అధికారులు, సిబ్బందితో చేయించి, జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, టిఏ శ్రీనివాస్, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీ ఓ పవర్ వేణు, జేడీఎం హరికృష్ణ,మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు**




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని తహశీల్దార్ దోమలు జగదీశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గురుకుల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ చేసి ఓటు హక్కు పై నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన సెంటర్లో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం

**అంబేద్కర్ సెంటర్లో మానవహారం**

**ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)**– మణుగూరు లో స్థానిక తహశీల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వంగా రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ లో విద్యార్థుల చే మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి వారితో ఓటు హక్కు వినియోగం పై తహశీల్దార్ రాఘవ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డి.ఎస్.పి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తప్పనిసరిగా ఓటు వేయాలన్నారు. 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, అంతేకాకుండా జాతీయ ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసి75 సంవత్సరాలు గడిచిందని వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఖచ్చితంగా ఓటు వేస్తాము. ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు కన్నా ఏది ముఖ్యం కాదనే నినాదం తో ముందుకెళ్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఎన్టియుసి మిత్రపక్షాలకి మాల ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్)**– సారపాక ఐటిసి లో ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికల లో మాల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ టిఎన్టియుసి మిత్రపక్షాలకు తమ మద్దతు తెలియజేస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. సకాలంలో మంచి వేతన ఒప్పందం చేసి సమర్థవంతంగా పనిచేస్తూ మళ్లీ గెలుపు దిశగా వెళుతున్న టిఎన్టియుసి మిత్రపక్షాలకే రాబోయే వేతన ఒప్పందం చేయగల సత్తా ఉందని విశ్వసిస్తూ తమ పూర్తి మద్దతు టిఎన్ టియుసి మిత్రపక్షాలకు ఉంటుందని వారు తెలియజేశారు. రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో టిఎన్ టియుసి మిత్రపక్షాల ఘన విజయానికి తమ తోడ్పాటు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,మాల మహానాడు గౌరవ అధ్యక్షులు బల్లెం మధు, అధ్యక్షులు తుమ్మల సంగీతరావు, ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు, సామేలు, కట్ట ఆదం, బొప్పన ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక

**ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వ జాతీయ ఓటరు దినోత్సవం ను రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓటు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య విద్యార్థుల చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించిన అనంతరం మాట్లాడుతూ ఓటుహక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక అని,ప్రపంచ స్థితిగతులు మార్చే శక్తి ఓటుకు ఉన్నదని, ఒక వ్యవస్థకు ప్రజ వ్యవస్థలో ప్రజాప్రతినిధి ఎంత అవసరమో ఆప్రజానిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమని, ఓటు కేవలం ఎన్నికల ప్రక్రియ తంతుగా కాకుండా సమాజ పురోగతికై ఉపయోగపడాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా తమ చుట్టూ ఉన్న వారిని ఓటు చైతన్యం ద్వారా అవినీతి రహిత సమాజ స్థాపన కోసం చైతన్యవంతులను చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఎం రాజు, టి ప్రభాకర్ రావు , డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరావు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు , జి శేఖర్, బి సరిత,టి సురేందర్,ఎస్ ఈశ్వర్,ఎస్.కె ఇమామ్ ఎస్ కె రియాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుమతులు గెలుచుకున్న జగన్నాథపురం పాఠశాల విద్యార్థులు



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్) –** జాతీయ ఓటర్స్‌డే సందర్భంగా కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన జూనియర్ డ్రాయింగ్ కాంపిటీషన్లో పాల్వంచ మండలం లోని జగన్నాథపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. బహు మతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జూనియర్ డ్రాయింగ్ కాంపిటీషన్లో జగన్నాథపురం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఎల్ స్రవంతి సెకండ్ ప్రైజ్, 9వ తరగతి చదువుతున్న యేసుమని 3వ ప్రైజ్ ను అందుకున్నారు.. ఈ సందర్భంగా శనివారం పాఠశాల హెచ్‌ఎం ఎంఈఓ ఏ శ్రీరామ్ మూర్తి ఉపాధ్యాయులు బాల్య, శ్రీనివాస్ పాపారావు, కావూరు శ్రీనివాస్, వెంకటరెడ్డి, సత్యవతి,వెంకటమ్మ, భవాని దేవి, దుర్గా శైలజ, యువతి మని, మాధవి, తదితరులు అభినందనలు తెలిపారు.

## విద్యుత్ ఉత్పత్తి పెంచడంలో కార్మికులు సమిష్టిగా కృషి చేయాలి

**(హెచ్ -142) యూనియన్ డైరీ ని ఆవిష్కరించిన కేటీపీఎస్ ఏడవ దశ సీఈ పాలకుర్తి వెంకటేశ్వరరావు**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** విద్యుత్ ఉత్పత్తి చేయడంలో కార్మికులు ముఖ్య భూమిక పోషించాలని కేటీపీయస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్–142 ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2025 " విద్యుత్ కార్మిక డైరీ"ను, క్యాలెండర్ ను, టేబుల్ టాప్ క్యాలెండర్ ను చీఫ్ ఇంజనీర్ పి వెంకటేశ్వరరావు తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కెవి రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వెంకట్ రెడ్డి, నాయకులు ఎస్ శ్రీనివాసాచారి డి సత్యరాజ్ స్టీవెన్ వెంపటి వెంకటేశ్వర్లు షేక్ సయ్యద్ పబ్బు శ్రీహరి, ఎస్ నాగభూషణం టి కోటేశ్వరరావు, ఎం శివరాం, ఉపేందర్,లక్పతి,రాములు, బాబురావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మందలపల్లి గ్రామంలో చింతలచెరువు కుటుంబరావు కుమార్తె నిశ్చయ తాంబూలాలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణహాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె అబ్బాస్ అలీ (సైదా) గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వడ్లగూడెం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుంజా వీరస్వామి కుమార్తె వివాహం ఇటీవలే జరగగా నూతన దంపతులు నికిత నాగరాజు లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మందలపల్లి గ్రామంలో చిట్టూరి నవరత్నం ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరామర్శించి సానుభూతి తెలిపారు. వడ్లగూడెం గ్రామంలో కీళ్లవాతం సమస్యతో ఇబ్బంది పడుతున్న మొగిలి రూప ని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాగులకు ఉచిత రాయితీ బస్ పాసులు అందజేసిన డి.ఎస్.పి



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)–** మండల కేంద్రంలో సురక్ష బస్టాండ్ వద్ద మేము సైతం మిత్రమండలి ఆధ్వర్యంలో దివ్యాగులకు ఉచిత రాయితీ బస్ పాస్ లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ లో ఉన్న దివ్యాగులకు ఉచితం గా బస్ పాస్ లు ఇవ్వటం సంతోషంగా ఉందని, మేము సైతం మిత్రమండలి వారు ఈ ప్రాంతం లో అనేక రకాలుగా సేవలు అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్, మేము సైతం మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ రాష్ట్ర నేత కాసాని ఐలయ్యకు విప్లవ జోహార్లు అర్పించిన సీపీఎం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** సీపీఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నేత కాసాని ఐలయ్యకు సిపిఎం నేతలు జోహార్లు అర్పిస్తూ సంతాప సభ ను స్థానికఏలూరి భవన్ లో జరిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ సిపిఎం మండల కమిటీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇల్లందు పార్టీ ఉద్యమానికి తోడ్పాటు అందించిన మహా నేత కాసాని ఐలయ్య అని వారు అన్నారు. తన జీవితం మొత్తం పార్టీ కి పెదప్రజలకు అంకితం చేసిన మహనీయుడు కాసాని ఐలయ్యఅని పేర్కొన్నారు.సీపీఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలలో పాల్గొనాల్సి ఉండగా అనారోగ్య కారణాల వల్ల ఈరోజు శనివారం ఉదయం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య శాలలో చేరి డయాలసిస్ జరుగు తుండగా గుండెపోటు తో ఈ మధ్యాహ్నం తుది శ్వాస విడిచారని తెలిపారు.వారి కుటుంభానికి ప్రగాఢ సంతాపాన్ని ఇల్లందు మండల కమిటీ తెలిపింది. వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆదివారం ఉదయం 10గంటలకు సుజాత నగర్ లో కాసాని ఐలయ్య సంతాప సభ జ్వరగనుందని తెలిపారు.ఈ సంతాప సభలో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, ఖాదర్, బోస్, సర్వన్,లక్ష్మీ, సంధ్య, మరియా, వీ రాము, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ, అబ్బాస్, వజ్జా సురేష్, నాగరాజు, సత్యనారాయణ కోరి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయండి : టీయుసిఐ





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర రెండవ మహసభను జయప్రదం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ షా వలి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సింగరేణి డిపార్ట్మెంట్లలో మహాసభలకు సంబంధించి ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులను ఉద్దేశించి యాకుబ్ షావలి మాట్లాడుతూ బొగ్గు పరిశ్రమల్లో దేశవ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు 2013 నుండి అమలు జరుగుతున్నాయన్నారు. సింగరేణిలో మాత్రం గత పది సంవత్సరాల ప్రభుత్వంలో నయా పైసా పెంచిన పాపన పోలేదని షావలి అన్నారు. ఈనెల 31న శుక్రవారం రోజు ఇల్లందు, ఎల్లన్న భవనంలో, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్, వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.చిన్న జీతంలో కాంట్రాక్టు కార్మికుల దగ్గర సీఎం పిఎఫ్ కట్ చేస్తున్నారన్నారు. వారి సీఎం పిఎఫ్ లో ఎంత జమయిందో తెలుపకపోవడం బాధాకరమన్నారు. కన్వీనియన్స్ టెండర్లు మారుతున్నాయని, కొత్త టెండర్లు పిలుస్తున్నారు. డ్రైవర్ కి ఉద్యోగం ఉంటది ఉండదు ఇప్పటిదాకా కట్ చేసిన పైసలు హెూల్డ్ లో పెట్టిన మంటున్నారు. డ్రైవర్ ఉద్యోగం లేకపోయినా సింగరేణి చుట్టు తిరుగుతూనే ఉండాల్సిన పరిస్థితి దాపురించక ముందే వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. జాప్యం జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు.కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు సింగరేణిలో పెంచేందుకు గత ప్రభుత్వం ముఖం చాటేసిందని తెలిపారు.వాగ్దానాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని తెలిపారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు పెంచే నిర్ణయం తీసుకోకపోతే కలిసొచ్చే సంఘాలతో కలుపుకొని పెద్ద ఎత్తున కార్మికులను పోరాటాలకు సిద్ధం చేస్తామన్నారు. ఇల్లందులో ఈనెల 31న జరుగు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సభలో చర్చించి భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించేందుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాల్సిందిగా సింగరేణిలో అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోటి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సింగరేణి కన్వీనియన్స్ డ్రైవర్ల యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి, రెడే బోయిన గోపి, బ్రాంచ్ నాయకులు, చంద్రమోహన్, రమేష్, తరుణ్ గాదె రాజేశ్వరి, విజయ, లింగమూర్తి, సైదా మల్లేశ్వరి, ఉపేందర్, నిర్మల శేఖర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోబోతున్న ఇద్దరు అధికారులు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు అటవీశాఖ సబ్ డివిజనల్ పరిధిలో ఇద్దరి అధికారులు గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఆదివారం ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకోనున్నారు. అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధబోయిన రమేష్, మణుగూరు రేంజ్ పరిధిలో మనుబోతులగూడెం సెక్షన్ ఆఫీసర్ పూనం నాగరాజుకు ఈ అవార్డులను అందుకోనున్నారు.అటవీ భూములను సంరక్షణ, సంపదను కాపాడడం, అన్యకాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని గ్యాప్ ప్లాంటింగ్, ప్లాంటేషన్ నిర్వహించబోయే కార్యక్రమంలో భాగంగా వారు సేవలను గుర్తించి ఈ పురస్కార్ అవార్డులను అందజేయనున్నారు.

## ప్రతి ఓటరు తమ హక్కును వినియోగించుకోవాలి





జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించిన అధికారులు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల తహశీల్దార్ కే స్వాతి బిందు ఆధ్వర్యంలో మండల అధికారులతొ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు.అధికారులు ర్యాలీ ద్వారా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలుపుతూ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద కు చేరుకున్నారు.జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహశీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిందని, ఓటు హక్కు పొందిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఓటు వినియోగించు కోవాలన్నారు. ఎలాంటి ప్రలోబాలకు గురి కాకుండా తమ హక్కును సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఓటు హక్కును తాము వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు కొరకు దరఖాస్తు చేసుకోవాలని స్వాతి బిందు సూచించారు.ఈ కార్యక్రమంలొ ఎంపిడిఓ దగ్గుల కరుణాకర్ రెడ్డి, ఎంఈఓ బానోత్ జూంకిలాల్, ఎంపిఓ తులసిరామ్, జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి, ఆర్ఐ లు వీరభద్రం, ఆదినారాయణ, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## –కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి కష్టాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి ఈరోజు రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారు ఆ ధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ మీరు అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుందనీ అలాంటి ప్రభుత్వంపై టిఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారాని తస్మాత్ జాగ్రత్త ..మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. అయినా మీరు మారట్లేదనీ ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసికట్టుగారెండు కళ్ళలాగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలో ఆర్థిక లోటు వున్న కానీ వాటిని అధిగమించి ముందుకు సాగుతున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు..రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసే ఆర్థికంగా దెబ్బతీసే రాష్ట్రాన్ని దోచుకు తిన్న టిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి.పి.సి. సి సభ్యులు, ఓ .బి.సి. సెల్ జిల్లా అద్యక్షులు,కామేపల్లి పి. ఏ .సి. ఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఐ ఎన్ టి యు సి.మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా %×% ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి.వై.పాషా, జిల్లా ఓ.బి.సి. సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి సూర్యనారాయణ, నగర ఐ ఎన్ టి యు . సి. ఓ బి సి సెల్ అధ్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్రం పట్ల విద్యార్థులకు అవగాహన

## – విశ్వశాంతిలో విద్యార్థులకు క్రీడల పోటీలు





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** నేడు జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పరిష్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో కొద్ది రోజులుగా విద్యార్థులకు భారత రాజ్యాంగంపట్ల అవగాహన కల్పి కల్పించారు. శనివారం విద్యార్థులకు కబడ్డీ తదితర క్రీడల పోటీలు నిర్వహించారు. విద్యార్థులచే వివిధ కృతులలో పిరమిడ్ విన్యాసాలు చేయించారు.స్వతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకంలోని మూడు రంగులు, అశోక చక్రం యొక్క ఆవశ్యకత, విశిష్టత వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు మాట్లాడుతూ.. మన జాతీయ పతాకం దేశము యొక్క ఐక్యతను, సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని, గొప్పతనాన్ని , దేశభక్తిని చాటుతుందని విద్యార్థులకు వివరించారు. భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్దదైన భారత రాజ్యాంగ రచనకు చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.

# అనుమతులు లేని మూడు రక్త పరీక్షా కేంద్రాలు సీజ్



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన బోనకల్ లో అనుమతులు లేకుండా నడుపుతున్న మూడు రక్త పరీక్ష కేంద్రాలను ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఏసిపి ఆదేశాల మేరకు సీఐ తిరుపతిరావు, స్థానిక ఎస్సై మధుబాబు లు సంయుక్తంగా సిబ్బందితో కలిసి శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం టాస్క్ ఫోర్స్ సిఐ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎలాంటి అనుమతులు లేని మూడు ప్రైవేటు లేపను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ల్యాబ్ లను సీజ్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డా. వేముల స్రవంతి, ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై పి.రామారావు, హెడ్ కానిస్టేబుల్స్ ఎస్.కె ఖాసిం సాహెబ్, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు మార్చేది ఓటరే

## –15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మధిరలో భారీ ర్యాలీ

## –మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఎక్కువ మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే స్థాపించబడింది మరియు మొదట 25 జనవరి 2011న జరుపుకుంది.ఈ 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం మధిరలో మధిర సివిల్ కోర్ట్ జడ్జ్ కార్తీక్ రెడ్డి,తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు సీఐ మధు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఎండిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం 9.30 గంటలకు స్థానిక శ్రీనిధి డిగ్రీ కాలేజ్ నుండి ట్యాంక్బండ్ మీదగా వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రాంబాబు మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కనిపించటం జరుగుతుందన్నారు. 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో వారంతా చురుకుగా పాల్గొనలాచేయడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం అని అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కళాశాల విద్యార్థులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు జనవరి నెల 22, 23 తేదీన కొత్తగూడెం ప్రభుత్య పాలిటెక్నికల్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లాల స్థాయి డిస్ట్రిక్ట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నికల్ గేమ్స్ ,స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ గేమ్స్ ,స్పోర్ట్స్ మీట్ లో సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు అనేక ఈవెంట్స్ లో విజయం కైవసం చేసుకున్నారు. ఈ మీట్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన 08 కళాశాలలు పాల్గొన్నాయి. తమ కళాశాల విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల ఫీజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలియజేసారు. బాలుర వాలీబాల్ పోటీల్లో వరుసగా 3సార్లు ప్రథమస్థానం సాధించి హాట్రిక్ కైవసం చేసుకున్నారు. అలాగే బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం సాధించారు. బాలుర విభాగంలో: 1. వాలీబాల్ ప్రథమ స్థానం 2. టేబుల్ టెన్నిస్ డబుల్స్ ప్రథమ స్థానం, 3. చెస్ ద్వితీయ స్థానం, 3.బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్. బాలికల విభాగంలో: 1. వాలీబాల్ ప్రథమ స్థానం 2.లాంగ్ జంప్ బాలికలు ప్రథమ స్థానం, 3. బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, 4. 200 మీటర్స్ ద్వితీయ స్థానం, 5. షాట్ పుట్ ద్వితీయ స్థానం, 6. జావలిన్ త్రో ద్వితీయ స్థానం, 7. డిస్కషన్ త్రో తృతీయ స్థానం. ఇవే కాకుండా గతంలో కూడా అనేక విజయాలు కైవసం చేసుకున్నారని కళాశాల ఫీజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వాలీబాల్ బాలురు, బాలికలు టేబుల్ టెన్నిస్ డబల్ బాలురు, లాంగ్ జంప్ బాలికలు ఫిబ్రవరి నెలలో 3,4 తేదీల్లో జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రభుత్య పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు పోటీల్లో పాల్గొనున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ కేవలం సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు మాత్రమే ఎక్కువ విజయాలు సాధించి ఉమ్మడి జిల్లాకు పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని తెలుపుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కూడా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మంచి విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆల్పాహారం



**వైరాసూర్యమేజర్ న్యూస్ః–** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో లయన్స్ క్లబ్ అధ్య క్షులు చింతలపూడి వెంక టేశ్వర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా జూనియర్ కళాశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శనివారం పదివేల రూపా యలతో అల్పాహారం అందించారు అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుల్లో రాణించాలని పట్టుదలతో సాధించాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలని అన్నారు ప్రతి సంవత్సరం కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఎదగాలని ఇప్పటినుండి సమాజ సేవ కూడా అందించాలని తెలిపారు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు సెక్రటరీ అపూర్ రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు టీచర్లు చంద్రశేఖర్ కృష్ణ లలిత దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న మాదిగల గిన్నిస్ బుక్ రికార్డుకు సన్నద్ధం

**-వెయ్యి గొంతుకలు... లక్ష డప్పులు ఒక చరిత్రాత్మకం, -హైదరాబాద్‌కు మాదిగ సోదరులు భారీగా తరలిరావాలి**

**-మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ పిలుపు**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన వెయ్యి గొంతుకలు... లక్ష డప్పులు ఒక చరిత్రాత్మకం కాబోతుందని, ఈ మహా ఘట్టం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించే అవకాశం ఉందని మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ పేర్కొన్నారు. కోణార్క్ హొటల్లో శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆత్మీయ సమావేశం చెరుకుపల్లి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణను అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కూడా తెలంగాణలో అమలు చేయడం లేదని, అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో అమలు చేసి చూపిస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు దశాబ్దాలుగా మాదిగ జాతి అడుగడుగునా అనేక అవరోధాలు ఎదుర్కొంటూ వస్తున్నారని, మాదిగలకు న్యాయం చేయాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత అవమానాలకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగేవెయ్యి గొంతుకలు... లక్ష డప్పుల కార్యక్రమం కానీ విని ఎరగని రీతిలో జరగబోతుందని, ప్రతి మాదిగ బిడ్డ భుజాన డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. చేతికి అందే ఫలాలు కొందరు వ్యక్తులు అందకుండా అడ్డుపడుతున్నారని, ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన అంతిమ విజయం మందకృష్ణ మాదిగ దేనిని అన్నారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన దానిని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమం కనువిప్పు కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం లక్షలాదిగా హైదరాబాద్ కు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సుంచు అశోక్. మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, జాతీయ కార్యదర్శి చాటింపు అశోక్, జాతీయ సలహాదారుడు గుంజలూరి దేవేందర్, నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీందర్ ,రాష్ట్ర నాయకులు గుద్దేటి రమేష్ బాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసరావు. కార్యదర్శి దాన కరుణ, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు దేవా,మట్టి దేవేందర్, శ్రీనివాస్, సైదులు, మేడి రమేష్, ప్రభాకర్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంపుల తొలగింపు






**సూర్యప్రతినిది ఖమ్మం**

నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాల నుసారం శనివారం పాండురంగా పురంలోని రోడ్డు మీద కట్టినటు వంటి ర్యాంపులు,పూల మొక్కల కోసం వేసినటువంటి కుండీలు గద్దెలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించడం జరిగినది.,ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లోని ప్రజలందరూ వారి ఇంటి ముందు రోడ్డు మీద ర్యాంపులు కానీ పూల మొక్కల కోసం కుండీలు గద్దెలు గాని కూర్చోవడానికి దిమ్మలు నిర్మించటం వల్ల రహదారులన్నీ చిన్నగా ఏర్ప డటంతో వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది, రోడ్డు చిన్నగా అవుతుంది. అలా పూల దిమ్మెలు కట్టడం వల్ల ఆ మట్టి అంతా కాలవలోకి పడి కాలువలు పూడుకపోయి నీరు పోకుండా ఉంటుంది అంతే కాలువలు శుభ్రం చేయటానికి కూడా ఇబ్బంది ఏర్పడుతుంది అందువల్ల ఎవరు రోడ్డుమీదికని దిమ్మెలు కానీ పూలకుండీలకి ప్రత్యేకించి కుండీలు కానీ సైడ్ కాలువలు మీద రోడ్డుమీద కానీ నిర్మించోద్దని తెలియజేయడం జరిగినది ఒకవేళ ఎవరైనా అలా నిర్మిస్తే స్వచ్ఛందంగా వారు ఎవరి వారు తొలగించుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ మేళాలో దరఖాస్తుల స్వీకరణ ఖమ్మం నగర పాలక సంస్థ నందు ఇంటి పన్ను పంపు పన్ను సంబంధిత సమస్యల కొరకు ప్రత్యేక రెవెన్యూ మేళా ని ఏర్పాటు చేయడం అయినది. ఈ రెవెన్యూ మేళాలో రెవెన్యూ తప్పులు సవరణ ఇంటి నెంబర్స్ ఎవరైనా ఇంటి పన్ను నమోదులో తప్పులు గురించి ఇంటి పన్ను ఎక్కువగా పడిన వారి సమస్యల పరిష్కారం గురించి డబ్బులు ఇంటి నెంబర్ నమోదు చేసిన వారి సమస్యలు పరిష్కారాలు, పంపు పన్నుల్లో ఏర్పడిన సమస్యల పరిష్కారం గురించి దరఖాస్తులు స్వీకరించడమైనది. ఇట్టి దరఖాస్తులోను వారం రోజుల్లో పరిష్కారమయ్యే లా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేయడం జరిగినది.

# శ్రీ చైతన్య ఉడాన్ క్రీడల ముగింపు ఉత్సవాలు

**-క్రీడలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. -ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి.**






**సూర్య ప్రతినిధి ఖమ్మం**

శ్రీ చైతన్య వార్షిక క్రీడా ఉత్సవాల ముగింపు లో భాగంగా శనివారం రాత్రి స్థానిక పుట్టకోట రోడ్డులో గల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ నందు పండగ వాతావరణం నెలకొంది. దీనికి ముఖ్యఅతిథిగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఉత్సాహ వాతావరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొని మానసిక ఆనందాన్ని పొందుతారని తెలిపారు. ఆమె విద్యార్థులతో తన అనుభవాల్ని పంచు కోవడంతో పాటు, ఈ స్థాయికి రావడానికి దోహదబద్ద అంశాలు సవివరంగా వివరించి వారిని ప్రభావితం చేశారు. ఇలాంటి వాతావరణం లో విధ్యాభ్యాసం జరగటం పిల్లలు చేసుకున్న అదృష్టమని,ఇట్లాంటి కోర్టులు, సదుపాయాలు నిజంగా అనందదాయకం అని, పాఠశాలల యాజమాన్యానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. శారీరకంగా దృఢంగా ఉంటే మానసికంగా కూడా సంసిద్ధులుగా తయారవుతారని ఆమె తెలియజేశారు. ఈ క్రీడా కార్యక్రమంలో సీనియర్ జూనియర్ విభాగాలలో బాలురు బాలికలకు విరివిడిగా టెన్నిస్, బాస్కెట్బాల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్, అతెల్టిక్స్ పోటీలు నిర్వహించారు.తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ మాటాడుతూ ప్రతి సంవత్సరము వివిధ విభాగాలలో క్రీడలను నిర్వహిస్తూ, విద్యార్థులతో విద్యతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొంచడం దించడం మా విద్యాసంస్థల యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరుణ సైదుబాబు, ఏ.జీ.ఎం లు చేతన్ మాథుర్, జయప్రకాష్, ప్రిన్సిపల్స్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం




**వైరాసూర్యమేజర్ న్యూస్:-** స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 జనవరి 25 నుండి ప్రతి సంవత్సరము ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నా మని బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, చెప్పిన అబ్రహం లింకన్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది, అని దేశ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే సాధనం, అని ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 326 మనకు ఓటు హక్కు కల్పించిందని, ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటు ఒక విలువ, అని రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా కుల, మత, జాతి, వివక్ష లేకుండా 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి రాజకీయ సమానత్వాన్ని చాటుతుందని, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరు కూడా ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ. లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, నాగలక్ష్మి, నరేంద్ర, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్యూటీ ఫస్ట్ ఫ్యామిలీ నెక్ట్

**- ఈవో నందిశెట్టి సేవలు అభినందనీయం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**



**కల్లూరు : సూర్య ప్రతినిధి** -కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ ఈ ఓ గా బాధ్యతలు చేపట్టిన నంది శెట్టి నాగేశ్వరరావు ఫస్ట్ డ్యూటీ నెక్స్ట్ ఫ్యామిలీ అంటూ తనదైన శైలిలో కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో ప్రజల ద్వారా ముద్ర వేసుకున్నారని చెప్పక తప్పదు. పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలు ఎటువంటి సమస్య గురించి అయినా సమాచారం ఈవో కు అందజేస్తే అట్టి విషయంపై వెనువెంటనే స్పందించి అక్కడ ఉన్న ఎటువంటి సమస్యనైనా దగ్గరుండి చేపిస్తున్నారని పలు గ్రామాల వారు అంటున్నారు. అందులో భాగంగా శనివారం ప్రధాన రాష్ట్రీయ రహదారి వెంపటి ఇరు పక్కల యన్ ఎస్ పి పరిసర ప్రాంతాలలో సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల కృషితో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఈవో నందిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేయించనైనది.ఎన్ఎస్పి పరిసర ప్రాంతాలలో గుంటలు పడిన చోట గ్రావెల్ తోలించి డోజర్ తో పరిశుభ్రం చేయించడం అయిందని ఎన్ఎస్పి పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉన్న దగ్గర బ్లీచింగ్ స్ప్రే చేయించటం జరిగిందని ప్రధాన రాష్ట్రీయ రహదారి పక్కన ఉన్న లీకెజీలను అరికట్టనైనదని. రోడ్డు మధ్యలో వున్న డివైడర్ పైన వున్న పిచ్చి మొక్కలను తీసివేయటం జరిగిందని డీవైడర్స్ పక్కన ఉన్న మట్టిని డోజర్ తో కుప్పలు చేసి ట్రాక్టర్ ద్వారా బయటకు పంపించడం జరిగిందని రోడ్డు పక్కన ఉన్న ప్లాస్టిక్ కవర్లు ను ఎరించటం జరిగిందీ.గర్ల్స్ హాస్టల్ పక్కన ఉన్న కాలువలో సిల్ట్ ను జెసిబి సహాయంతో పరిశుభ్రం చేయడం జరిగిందని ఈవో నందిశెట్టి తెలిపారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదు

## -ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు:గుండాల కృష్ణ
## -ఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫేయిర్ వెల్ వేడుకలు











ఖమ్మం (సూర్య బ్యూరో):
చదువుకు పేదరికం అడ్డుకాదని, నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అని ఎస్ బిఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి జూనియర్ కళాశాల ఫేయిర్ వెల్ వేడుకలు శని వారం స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి.ఈ కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభి ంచారు. ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అన్నారు.26 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశా లలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగ ులు గా, క్రీడాకారు లుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా



అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణవ న్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుం బాలలో, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా, ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.దీనిలో భాగంగా పలువిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జీ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన,-ముఖ్య అతిథిగా పాల్గొన్నట్రాఫిక్ ఎస్ఐ ఎస్, మధు ప్రసాద్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-
76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భద్రాచల పట్టణంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ , నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, భారత దేశం వీరుల దేశం, భారతదేశం వీరుల అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో స్కూల్ పిల్లలతో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ ఎస్, మధు ప్రసాద్ పాల్గొనిమాట్లాడారు.భారత దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ, జహార్ లాల్ నెహ్రూ, నేతాజీపటేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహాను భావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులందరూ కూడా మహనీ యుల త్యాగాలను స్మరించుకుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి రామకృష్ణ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు.




విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం పులిపాటి రామకృష్ణ, ఉపాధ్యాయులు ధనకొండ. శ్రీనివాసరావు , పి ఈ టి రమణ, ట్రస్టు నిర్వాహకులు బాలరాజు, బూరం నవీన్, బి సాయికుమార్, వంశీ, ఎడ్విన్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపా ధ్యాయినిలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) -
ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్ ఐ నరసింహారావు అన్నారు. శనివారం సోంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు కొరకు మండల రెవెన్యూ కార్యాలయం, బిఎల్ఓ లకు దరఖాస్తులను అందించాలని తెలిపారు. అంతేకాకుండా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రకటించి ప్రశంస పత్రాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోవిందు, ఉపాధ్యాయులు శారద, లక్ష్మి, దేవి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగనవాడి టీచర్ గోపోజి దేవామణి గ్రామ పెద్దలు బొరెం సంపత్ కుమార్, పెంకె నాగేంద్రబాబు, నస్కూరి క్రాంతి కుమార్, పండగ రాములు, పండగ ఉదయ్ కిరణ్ ఆశా వర్కర్ పండగ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా బాలాజీ కల్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-
మండల కేంద్రంలోని ప్రసిద్ధి గాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. కన్యాదాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు మురపాక సాయి, స్వాతి, దంపతులు వ్యవహరించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కన్యాదాతలు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం స్వామివారి కళ్యాణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ముందుగా వారు ఆలయ సిబ్బంది 8008184555, 81064594 78,ని సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# ఐటిడిఏ పిఓ రాహుల్‌కు స్పెషల్ అవార్డ్

## -గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న పిఓ రాహుల్...




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-
భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గవర్నర్ చేతుల మీదగా స్పెషల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ని ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# కాగిత రహిత విధానంలో ఎస్సీ విద్యార్థుల ఉపకార వేతనాలు బోధనా రుసుములు మంజూరు

## –షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, బోధనా రుసం మంజూరులో కాగిత రహిత విధానం అమలుకానుందనీ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో సుమారు 10 వేల మంది ఎస్సీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఏటా దరఖాస్తు చేసుకుంటున్నారనీ,వీరికి కేంద్రం 60 శాతం ,రాష్ట్రం 40 శాతం చొప్పున నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రక్రియ విద్యార్థుల నుంచి మొదలై కళాశాలలు, సంక్షేమ శాఖలు, రాష్ట్ర మంత్రిత్వ శాఖకు చేరి క్షేత్రస్థాయిలోని బ్యాంకుతో ముగస్తుందన్నారు. విద్యార్థులు ఈ -పాస్ వెబ్సైట్లోని ప్రాథమిక దరఖాస్తును ఎంపిక చేసుకుని, మీ-సేవా కేంద్రంలో ఆధార్ ధృవీకరణ చేసిన అనంతరం ఆన్లైన్లోనే దరఖాస్తును నింపాలన్నారు.దరఖాస్తు పూర్తి చేసిన వెంటనే అది కళాశాల లాగిన్ కు వెళ్తుందని, కళాశాల యాజమాన్యం, విద్యార్థుల వివరాలు, ధృవపత్రాలు, మార్కులు, హాజరు, తదుపరి తరగతికి ప్రమోట్ అయ్యారా, లేదా అని పరిశీలించి డిజిటల్ కీ ద్వారా ఆమోదించాలన్నారు. జిల్లాలోని ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ డిజిటల్ కీ కొనుగోలు చేసి ఈ-పాస్ వెబ్సైట్ నుంచు రిజిష్టర్ చేసుకుని విద్యార్థుల ఫ్రెష్ ,రెన్యూవల్ దరఖాస్తులు జిల్లా అధికారికి ఆన్లైన్ ద్వారా పంపాలని కోరారు.తర్వాత స్థాయిలో దరఖాస్తులు ఆన్లైన్ లో జిల్లా సంక్షేమ కార్యాలయానికి చేరుతాయనీ,జిల్లా సంక్షేమాధికారి డిజిటల్ కీ తో ఆమోదించాక, రాష్ట్ర కార్యాలయానికి అందుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయా దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వానికి పంపించి, తన వాటా 40 శాతం నిధులను 'సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రత్యేక ఖాతా'లో జమ చేస్తుందన్నారు. అనంతరం కేంద్ర సామాజిక మంత్రిత్వ శాఖ వారు, విద్యార్థుల దరఖాస్తులను ఆమోదించి, మిగతా 60 శాతం నిధులను జమ చేస్తారనీ వెంటనే విద్యార్థుల ఖాతాల్లోకి ఉపకార వేతనాలు వెళ్తాయన్నారు.ఈ క్రమంలో దరఖాస్తు, పరిష్కారం, ఆమోదం, బిల్లుల జారీ, నగదు జమ పనులన్నీ ఒక్క కాగితం ముక్క అవసరం లేకుండానే ఈ - కార్యాలయ తరహా కొనసాగాలన్న కేంద్ర ప్రభుత్వ సంస్కరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

**-'పేరు'కు పదో తరగతి మెమోనే ప్రామాణికం**

విద్యార్థుల దరఖాస్తు కోసం ఈ-పాస్ వెబ్సైట్లో ప్రత్యేక సాఫ్ట్వేర్ ను పొందుపరిచారని ,ఆధార్ లో పదో తరగతి మెమోలో ఉన్నట్లుగా పేరు ఉంటేనే దరఖాస్తు చేసేందుకు అర్హులు అని, లేకుంటే ఆధార్ లో పేరు సవరించుకున్న తర్వాతే దరఖాస్తు చేయాలన్నారు.ఇదే సమయంలో బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకుంటే విద్యార్థుల ఖాతాలో నిధులు జమకాబోవని తెలిపారు.

# ఆవేదనలో పంచాయతీ కార్యదర్శులు!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం 4 కీలక పథకాలకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి గ్రామ సభలు నిర్వహిస్తోంది. అర్హులను గుర్తించే పనిలో పడింది.ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారు. అయితే.. ఈ కీలక ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ముఖ్యం. కానీ వారు ప్రస్తుతం గ్రామాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ప్రజలు దాడులు చేస్తారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పని ఒత్తిడి పెరుగుతోందని వాపోతున్నారు. ప్రస్తుతం

**రాజకీయ ఒత్తిళ్లు..**నగరాలు, పట్టణాలతో పోలిస్తే.. గ్రామాల్లో పరిస్థితి వేరేలా ఉంటుంది. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు వారికి రాకపోతే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్లలేక.. గ్రామాలకు వచ్చే పంచాయతీ కార్యదర్శులను నిలదిస్తున్నారు. ప్రస్తుతం ఉన్నవారిలో చాలామంది కొత్తవారు.

**నుంచి ఒత్తిడి వస్తుంది-** కీలక పథకాల అమలుకు సంబంధించి ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. దీంతో కలెక్టర్లు ఎంపీడీవోలపై ఒత్తిడి పెంచుతున్నారు. వారు పంచాయతీ కార్యదర్శులను పరుగులు పెట్టిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది.

దీంతో అటు ఉన్నతా ధికారులు, ఇటు స్థానిక నాయకుల నుంచి ఒత్తిడి పెరిగింది. మరోవైపు పథకాలు అందని వారినుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇన్ని సమస్యల మధ్య ఉద్యోగం చేయడం కంటే.. మానేయడం ఉత్తమం అనే అభిప్రాయాలను పంచాయతీ కార్యదర్శులు వ్యక్తం చేస్తున్నారు. 'మేం చేసే పని చేస్తున్నాం. అందరి పేర్లు ఎందుకు రాలేదంటే మాకెలా తెలుస్తుంది. గ్రామాల్లో ప్రజల మెప్పుకోసం రాజకీయ పార్టీల నాయకులు మమ్మల్ని తిడుతున్నారు. మరికొందరు తమపై దాడిచేయాలని ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా గ్రామం కాకుండా ఇంకో గ్రామం బాధ్యతలు మాకే అప్పగిస్తున్నారు . పని ఒత్తిడి తీవ్రంగా ఉంది. పైగా బెదిరింపులు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పనిచేయడం కంటే ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంటడం మేలు అనిపిస్తుంది అని పలువురు సెక్రటరీలు వాపోతున్నారు.

# బి.ఆర్.ఎస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## – ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారని ఓ.బి.సి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్య నారాయణ విమర్శించారు.ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందనిదయచేసి అన్ని డివిజన్లు ప్రజలు ప్రజా పాలన సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు.ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను నెరవేర్చనున్న ప్రజా ప్రభుత్వం అని ,కొంత మంది బి.ఆర్.ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ప్రజా పాలన సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారనీ అటువంటి వారికి ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గలలో ఏ ఒక్కరికి కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదనీ,అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. అమాయక ప్రజలను రెచ్చగొట్టి ప్రజా పాలన లో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా బి.ఆర్.ఎస్ చేస్తుందని,దయచేసి అన్ని డివిజన్ ప్రజలు గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందుతారన్నారు.ప్రజా పాలనలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారనీ మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవలన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుండడం తో బి. ఆర్.ఎస్ నేతలకు కడుపు మంటగా ఉంటుందని అందుకే చిల్లర వేషాలు వేస్తున్నారని విమర్శించారు.

# రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన నారాయణ ఒలంపియాడ్ విద్యార్థి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక కవిరాజ్ నగర్ వీధి-13 గల నారాయణ ఇంగ్లిష్ మిడియం పాంశాలలో 8వ తరగతి చదువుతున్న దారా మిదిలేష్ ఈనెల 21,22,23 హైద్రాబాద్ లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ -2025 నిర్వహించిన అండర్-14 బాలురు విభాగంలో , రింక్-1, 500 మీటర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, రోడ్ రేస్-2000 మీటర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి, సాధించడం పట్ల ఖమ్మం నారాయణ విద్యాసంస్థలు ఏ జి యం యస్. రాంకీ తో పాటు , అర్.ఐ క్రాంతి కుమార్ మిధిలేష్ కి అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ అమలోద్భవి మాట్లాడుతూ ప్రతిభను దాచి ఉంచడం కన్నా దాన్ని బయటకు కనబరిచి తన సత్తా చాటుకున్న మిదిలేష్ ను అభినందించారు. విద్యతోపాటు క్రీడా రంగంలో తమ ప్రతిభను కనబరిచే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ మాదవరావు, భువన్ కుమార్ ఏవో కిషోర్, పి ఈ టి చందు తో పాటు విద్యార్థి తల్లిదండ్రులు వంశీకృష్ణ, శశికళ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాసాని ఐలయ్యకు విప్లవ జోహార్లు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐలయ్య ఆకస్మిక మృతికి శనివారం పెనుబల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. వి ఎం బంజర లోని చలమాల సూర్యనారాయణ భవన్ లో ఐలయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఎం సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల కోసం పోరాడుతూ సిపిఎం పార్టీ కార్యకర్తగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా పార్టీ అభివృద్ధికి జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. సుజాతనగర్ గ్రామపంచా యతీలో ఏడుసార్లు సిపిఎం పార్టీ సర్పంచ్ గా గెలిపించుకున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ జిల్లా కార్యదర్శిగా పేద ప్రజలు వ్యవ సాయ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు, గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల మీద పోరాటం నిర్వహించిన పోరాట యోధుడు కామ్రేడ్ కాసాని ఐలయ్యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, చలమాల నరసింహారావు, నల్లమల ప్రతాప్, చిలక రామచంద్రుడు, కొప్పుల వెంకటేశ్వరరావు, జువ్వ వెంకటేశ్వర్లు, నాగ బాలకృష్ణ పాల్గొన్నారు.

# జక్కంపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన డీసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కోటయ్య మాతృమూర్తి జక్కంపూడి శ్యామలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అంతకాకుండా గత నెలలో భార్య చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈరోజు జరిగిన శ్యామలమ్మ దశది నకర్మ కార్యక్ర మాలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతి తెలియజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఒకే ఒక నెలలో ఒక వ్యక్తి తన భార్యను తన తల్లిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆ లోటు ఎవరు పూడ్చలేనిదని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలాంటి దుర్వ్యసనం లేని మంచి మనిషి జక్కంపూడి అని, అలాంటి వ్యక్తికి ఇలాంటి కష్టం రావడం దుర్భష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, ఎస్.కె రబ్బానీ పాషా శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు, అంబడిపూడి భద్రయ్య, అంబడిపూడి మల్లికార్జున్ , చల్ల మల్లయ్య అంబటిపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి నగేష్ జక్కంపూడి ఉపేందర్, పల్లె వెంకట రాములు బాదావత్ నాగరాజు మరియు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్‌కు బాలల హక్కుల పై శిక్షణ

## – స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ భవనం నందు బిఎస్ఎన్ఎల్ ,ఎయిర్టెల్ ,వెలాసిటీ ,హై రిచ్, ఎగ్జిస్టెల్ ,రెయిన్బో నెట్ తదితర అంతర్జాల సేవల ఉత్పాదకులకు(ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్) ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్ తెలిపారు. అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు బాలలను ఏ విధంగా సురక్షితంగా ఉంచాలో వారు ఎటువంటి లైంగిక మానసిక వేధింపులకు గురికాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా సైబర్ సెల్ డిఎస్పి ఫణింద్ర శర్మ విచ్చేసి మాట్లాడుతూ నేటి ఆధునిక డిజిటల్ సమాజంలో ప్రతి ఒక్కరూ అంతర్జాల్లాన్ని వినియోగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదే సమయంలో బాలలు మహిళలు రకరకాల వేధింపులు గురవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. వీటిని నిరోధించడానికి సర్వీస్ ప్రొవైడర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలలకు అనవసరమైనటువంటి కంటెంట్ ను డెలివరీ కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. సైబర్ మోసాలు, బ్యాంకు మోసాలు, లాటరీ, లక్కీ డ్రా తదితర మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే 1930 నెంబర్ కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. స్కోప్ ఆర్ డి డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్ మాట్లాడుతూ బాలలు ఆన్లైన్ వేధింపులకు గురి కాకుండా ఆ విషయాల పట్ల జిల్లా స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాలైనా ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ ,యూట్యూబ్, వాట్సప్ తదితరాలను బాలలు వినియోగించినప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వల్ల బాలల్లో జ్ఞాపకశక్తి తగ్గిపోయి ఆలోచన సామర్థ్యం దెబ్బతిని చిన్న వయసులోనే అనేక రకాలైన మానసిక వ్యాధులతో బాధపడుతున్నారని కావున అందరం కలిసి బాలలను సురక్షితంగా ఉంచడానికి కృషి చేయాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారిని విష్ణు వందన మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈ అంతర్జాలానికి సంబంధించిన బాలల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందరూ తగు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, సర్వీస్ ప్రొవైడర్లు సేవలు అందించడానికి ప్రతి ఇంటికి వెళతారు కావున వారితో వారి పిల్లల తోటి మాట్లాడి అంతర్జాల వినియోగం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు లేని సమయంలో బాలలు అంతర్జాలాన్ని వినియోగించాల్సి వస్తే అనవసరమైన కంటెంట్ వారు చూడకుండా వాటి ప్రభావం పడకుండా ఫిల్టర్స్ లేదా బ్లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ నిపుణుడు అఖిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలలు ఆన్లైన్లో ఏ విధంగా వేధింపులకు గురవుతున్నారు అనే విషయాలను జరిగిన యదార్థ సంఘటనలు ఆధారంగా తయారు చేసిన వీడియోలను చూపిస్తూ ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు, సైబర్ సెల్ ఎస్ఐ రంజిత్ కుమార్, ఎస్పై విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, అఖిల్ టెక్నాలజీస్ బాధ్యులు అఖిల్ మరియు బిఎస్ఎన్ఎల్ బాధ్యులు ప్రసాద రావు, కాంత రావు , సుబ్బారావు, వెలాసిటీ నెట్వర్క్ ప్రతినిధి నాగేశ్వరావు, ఎయిర్టెల్ బాధ్యులు శ్రావణ్ కుమార్, ఎక్సిస్టెల్ బాధ్యులు నాగేశ్వరరావు , లోకల్ యూట్యూబ్ ఛానల్ బాధ్యులు ఉపేందర్ వెంకట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ అర్హుల జాబితాలో నుంచి మా పేర్లు తొలగించి నిరుపేదలకు ఇవ్వండి.....

### –మానవత్వం చాటుకున్న యువకులు......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
గత రెండు రోజుల క్రితం జరిగిన గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేసినట్లుగా వచ్చిన లిస్టులో తమ పేర్లు వచ్చాయని గ్రామంలో తమకంటే కూడా ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో నిరుపేదలు చాలామంది ఉన్నారని తమకు ఇల్లు మంజూరు అయిన లిస్టులో తమ పేర్లను తొలగించి ఆస్థానంలో నిరుపేదలకు అవకాశం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి కి రాతపూర్వకంగా రాసిచ్చి హుందాతనాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామాని చెందిన మధిర శ్రీనివాస్ రెడ్డి ఇనుకుళ్ల సుధాకర్ రెడ్డి లు శనివారం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తమకు కేటాయించిన రెండిళ్ళు నిరుపేదల కేటాయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ సందర్భంగా వీరిని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసురారెడ్డి, అలవాల జనార్ధన్ అలవాల వెంకటనరసయ్య లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మోడల్ విలేజ్‌గా రేపల్లె వాడ ఎంపిక..



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేపటి నుండి అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు చింతకాని మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణలను అందజేయనున్నారు. దీనిలో భాగంగా చింతకాని మండలంలో రేపల్లెవాడ గ్రామాన్ని ఎంపిక చేయాలనిడిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ను అందించనున్న అధికారులు..రేపల్లె వాడ మోడల్ విలేజ్ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఖమ్మం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్ గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## "నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే ముఖ్యమైనది."

### –భారత రాజ్యాంగ నిర్మాత, –డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జనవరి 26 1950న రాజ్యాంగ పరిషత్ రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. దీనిని పురస్కరించుకొని ఈ రోజును భారతదేశ సార్వభౌమ, సామ్యవాద,లౌకిక, గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాము. ప్రతి భారతీయుడు ఉత్సాహంతో, గర్వంతో భారతదేశం అంతటా సంబరాలతో జరుపుకునే పండుగ. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా,భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26న అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించారు. భారత పార్లమెంటు మొదటి సెషన్ కూడా ఇదే రోజు జరిగింది. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ మొదలగు మహనీయులను స్మరించుకొని వారికి నివాళులు అర్పించుకునే రోజు. గణతంత్ర దినోత్సవాన్ని జనవరి 26నే ఎంచు కోవడానికి చారిత్రక కారణము కూడా ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ ను ఈ రోజే ప్రకటించుకుంది. అందుకే సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈరోజునే చేయాలని నిర్ణయించారు. పౌరుల ందరికీ ప్రాథమిక హక్కులు మరియు న్యాయాన్ని పరిరక్షించే ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మించడంతో పాటు సార్వభౌమ గణతంత్ర దేశానికి పునాది వేసిన రోజు. ఈ రోజున భారత రాష్ట్రపతి దేశ రాజధాని ఢిల్లీలో త్రివర్ణ పతాకాన్ని కన్నుల పండువగా ఆవిష్కరిస్తారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు,భిన్నత్వంలో ఏకత్వం,దేశభక్తి,స్వేచ్ఛ,సోదర భావం, వివిధ రాష్ట్రాల సంస్కృతీ సాంప్రదాయాలు,దేశాభివృద్ధి పట్ల నిబద్ధత మొదలగు అంశాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక ప్రదర్శనా కార్యక్రమాలు వేడుకగా జరుపుకుంటాము . మన భారతీయ సైనిక బలగాల అద్భుత కవాతులను కూడా ప్రదర్శించుకుంటాము. గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు, మన దేశాన్ని తీర్చిదిద్దిన వారి అంకిత భావం, స్ఫూర్తి,దార్శ నికతను గుర్తు చేసుకుంటాము. వివిధ రంగాలలోని అద్భుత ప్రతిభావంతులకు, సమాజ సేవకు,దేశానికి అంకితమైన వారికి అవార్డు లతో గౌరవంగా సత్కరించుకుంటాము. పౌరుల ుగా మన బాధ్యతలను గుర్తు చేసుకుంటూ మన మంతా దేశాభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించాలని,ప్రపంచాన భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలపాలని, రాజ్యాంగాన్ని గౌరవిస్తా మని, దేశం గర్వపడేలా చేస్తామని పునరంకితమై ప్రతిజ్ఞ చేసే రోజు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందించిన: తంబూరు

### –సీఎంఆర్ఎఫ్ పేదలకు అందించటం వరం, –మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ముఖ్యమంత్రి సహాయ నిధి (సీయంఆర్ఎఫ్) నిరుపేదలకు వరంలాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయం లో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం లో దరఖాస్తు చేసుకున్న చాలా రోజుల వరకు అందేవి కావని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలలోపే అందించే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో సీయంఆర్ఎఫ్ బాధితులకు సకాలంలో చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,నాయకులు కొరకుంట్ల నాగేశ్వరరావు, మామిడి వెంకన్న,బొడ్డు బొందయ్య,వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్,జెర్రిపోతుల అంజని,బచ్చలకూరి నాగరాజు,బోయిన వేణు,ఈఊరి శ్రీనివాసరెడ్డి,కుక్కల హనుమంతరావు,మైసా శంకర్, మామిడి సుభద్ర, గుండా బ్రహ్మం,రాంబాబు, కడియాల నరేష్,మోర మల్లయ్య,కైలాస వెంకటేశ్వర్లు,మేకల వెంకటేశ్వర్లు,వడ్డే జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సువర్చలా హనుమత్ కళ్యాణం

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

వైరా శాస్త్రా నగర్ లోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు సువర్చల శ్రీ హనుమత్క కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతా యని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు వేద ఘనపాటి మాట్లాడుతూ మనం ఏదైనా గొప్ప పనిని తలపెట్టాలన్న తలపెట్టిన పని పూర్తి చేయాలన్న ఆ ఆంజనేయుడు ఆదర్శంగా నిలుస్తాడని హనుమంతుడు అంత గొప్పవాడు కావడం కారణం ఆయన బ్రహ్మచర్యం దీక్ష అని కూడా చెబుతారని అన్నారు మరి అలాంటి హనుమంతునితో పాటుగా సువర్చల దేవిని కూడా పూజిస్తారని అన్నారు హనుమంతుడు గురువు సూర్యుడు అన్న విషయం అందరికీ తెలుసని సూర్యునితోపాటు ఆకాశంలో తిరుగుతూ ఆయన దగ్గర వేదాలను నేర్చుకున్నాడని నాపై నవ్యాకారులుగా పిలవబడే 9 వ్యాకరణాలు కూడా నేర్చుకోవాలనుకు న్నాడని ఇప్పుడంటే పాణిని వ్యాకరణం ఒకటే ప్రచారలో ఉందని కానీ ఒకప్పుడు ఇంద్రసాంద్రం కౌమారకం అంటూ తొమ్మిది రకాల వ్యాకర ణాలు ఉండేవని అన్నారు అయితే పెళ్లి అయిన వారికి మాత్రమే వీట న్నిటిని నేర్చుకునేందుకు అర్హత ఉంటుందని హనుమంతుడు ఏమో జీవి తాంతం బ్రహ్మచారిగా



ఉండిపోవాలని పట్టుదలతో ఉన్నారని అన్నారు అనంతరం సువర్చల హనుమత్ కళ్యాణం తిలకించిన భక్తులకు తలంబ్రాలను అందజేశారు సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు విశిష్ట ప్రముఖులను సన్మానించారు సన్మాన గ్రహీతల్లో ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులను చింత నిప్పు వెంకటయ్య భద్రాద్రి బ్యాంకు చైర్మన్ మరియు విశిష్టమైన రైతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు పి వెంకట్రావు ప్రోగ్రాం కన్వీనర్ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి సమితి కన్వీనర్ సిహెచ్ శేష సత్య కుమార్ ఆర్ జె రత్నాకర్ కరెడ్ల సూర్యనారాయణ భూక్య వెంకన్న శ్రీరామన అచ్యుత్ భాస్కరరావు బ్రహ్మశ్రీ శ్రీ ష్ణ చంద్రశేఖర్ సమన్వయకర్తలు సింధు ప్రవర్ణ రంగా వాసవి మాదినేని నాగరాణి యన్నం మాణిక్యమ్మ రాయల అన్నపూర్ణ రాయల రోజా తదితరులు పాల్గొన్నారు అనంతరం మహా అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు .కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి...అని

## -సీహెచ్సీ,పీహెచ్ఎలో కేంద్ర బృందం తనిఖీలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని తమిళనాడు కు చెందిన పాపులేషన్ రీసెర్చ్ కేంద్రం బృందం శనివారం మండలంలోని బోదులబండ,నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీలు చేశారు. తొలుత మండల కేంద్రంలోని సీహెచ్సీ లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు.రోగులకు అందుతున్న సేవల గురించి వార్డులలో రోగులను కలిసి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు.వివిధ సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ల్యాబ్,ఆపరేషన్ వార్డులు, కాన్పుల గదులు,రోగుల పరీక్ష గదులను పరిశీలించారు.హస్పిటల్ కు వచ్చిన రోగుల ను కలిసి అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా కేంద్ర బృందం ప్రతినిధి మురుగేషన్ మాట్లాడుతూ...జిల్లాలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను,సీహెచ్సీ సెంటర్ ను ఐదు రోజుల పాటు తనిఖీలు




చేయనున్నటు పేర్కొన్నారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు మరియు కేంద్ర పథకాల పనిచేయడం గురించి నివేదికను అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రీచార్జ్ ఆఫీసర్ చందన్ కుమార్, జిల్లా నోడల్ అధికారి దుర్గ, జిల్లా కమిటీ అధికారి రఘురాం, వైద్య అధికారులు డాక్టర్ మంగళ, శ్రీకాంత్,నాగమణి,అర్జున్, సీనియర్ నర్సింగ్ అధికారులు,నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మహిళలలో ప్రతిభ వెలుగులోకి వస్తుంది

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



క్రీడల ద్వారా మహిళలలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందని కస్తూరి బా మహిళా మండలి అధ్యక్షురాలు గండికోట వెంకటలక్ష్మి అన్నారు.మండల కేంద్రంలో మహిళలకు మండలి ఆధ్వర్యంలో శనివారం వివిధ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అన్ని రంగాలలో మహిళలు రాణించాలని సూచించారు. పోటీల ద్వారా మహిళలలో స్నేహా భావం పెంపొందిస్తుందని పేర్కొన్నారు.మహిళా మండలి ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీదేవి,సహాయ కార్యదర్శి ఉషారాణి,కోశాధికారి పెండ్యాల శ్రీమతి, ఉపాధ్యాక్షురాలు తుపురాణి ప్రమీలా, నాగమణి,అశ్విని,దివ్య, పూర్ణిమ,పావని, పుష్పావతి,విజయలక్ష్మి, వైష్ణవి,ధనలక్ష్మి, రామరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# బోడెపుడి ట్రస్ట్ ద్వారా మరణించిన కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ

**ఖమ్మం సూర్యా రూరల్ న్యూస్**



ఖమ్మం రూరల్ రాజీవ్ గృహకల్ప 18వ బ్లాక్ లో నివాసం ఉంటూ ఇటీవల మరణించిన పందెపు సంజయ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీ బియ్యంన్ని ఇవ్వడం జరిగింది . అలాగే వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి బోడెపుడి ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ బోడేపూడి రాజా అన్నారు .

# బోనకల్‌లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల కేంద్రమైన బోనకల్ లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు స్థానిక తహశీల్ కార్యాలయం నుండి ప్ర ధాన రహదారి గుండా బస్టాండ్ సెంటర్ వరకు నినాదాలతో ప్రదర్శ న నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలి ప్రాంతంలో మానవ హారంగా నిల్చొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**





మండల ప్రజలందరికీ తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీ వో ఆర్ రమాదేవిలు 76వ గణతంత్ర దినో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76వ సంవత్సరంలోకి అడుగు ఎడుతున్నామని, ప్రపంచ రాజ్యాంగాల్లో మనది అతిపెద్దది, అత్యుత్తమమైనదన్నారు. రాజ్యాంగ పీఠికలోని ప్రతి పదాన్ని అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని పేర్కొన్నారు. 'మనది సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య దేశం. రిపబ్లిక్, సామాజిక న్యాయంతో పాటు, రాజ్యాంగం ప్రతి పౌరుడికీ భావ ప్రకటనా స్వేచ్ఛనూ, విశ్వాసాన్నీ కల్పిస్తోందన్నారు. మన రాజ్యాంగం అందరికీ సమాన హోదాతో పాటు సమాన అవకాశాలు అనే ఆదేశాన్ని కూడా ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని వారు సూచించారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.పొట్టి శ్రీరాముల సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ జె.మానిక్ప్ మాట్లాడుతూ...

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు పొందాలని సూచించారు.ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు.ఓటు ను అమ్ముకోవద్దని ఓటు విషయంలో నైతిక విలువలు కలిగి ఉండాలని సూచించారు.ఓటు యెక్క విలువ తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్లు ఆలస్యం మధుసూధన్రావు, బీ.రవి,ఎన్నికల విభాగం జూనియర్ సహాయకులు జె.ఎస్.సింగ్,వివిధ శాఖల అధికారులు,కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

## – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ లింగాల ప్రశాంత్







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్లు అనేక రకాల జిత్తులు ఉపయోగిస్తున్నారని మధ్య వయస్కులు వృద్ధులు దుర్భలులై ఉంటారని యువత మోసగాళ్లు పన్నిన ఉచ్చులో పడుతున్నారని సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడోద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైరా రోడ్డు నందు గల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ లింగాల ప్రశాంత్, చర్చ్ రోడ్ బ్రాంచి మేనేజర్ మురళీ కృష్ణ తెలియజేశారు. ఈరోజు ఉదయం స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ప్రజలకు సైబర్ నేరగాళ్ల నుండి అప్రమత్తంగా ఉండాలని చూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్ల గురించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. మొబైల్ నెంబర్ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఉపయోగించబడిందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ( టిఆర్ఏఐ) నుండి కాల్స్ చేస్తున్నామని మోసగాడి నుండి కాల్స్ యస్.ఎం.యస్. వస్తుంది సైబర్ నేరగాళ్ల మీ ఫోన్ సేవలు నిలిపివేయబడుతున్నాయని కూడా చెబుతారని అన్నారు. ఆతర్వాత సైబర్ క్రైమ్ పోలీసు విభాగం అధికారిగా నటిస్తూ మోసగాళ్లుకు కాల్ ఫార్వర్డ్ చేయబడుతుందని తెలియజేశారు. ఒక పోలీసు అధికారిగా నటిస్తూ మోసగాడు బాదితుడు లేదా బందువుపై నేరం ఆరోపణలు చేస్తాడని నకిలీ సిబిఐ అధికారి వీడియో లేదా ఆడియో కాల్ ద్వారా విచారణ జరిపి డిజిటల్ అరెస్టు అని మోసగాడు బెదిరిస్తాడని తెలిపారు. కస్టమర్ వద్ద పార్శిల్ చిక్కుకుందని మీ పేరు మీద క్రెడిట్ కార్డు జారీ చేయబడింది కుటుంబ సభ్యుడిని అరెస్టు చేశారని, స్టాక్స్ ట్రేడింగ్ చేయడం ద్వారా ధనవంతులు అవండి అంటూ, కెవైసి గడువు ముగిసిందని సులభమైన పనులు నుండి పెద్ద మొత్తంలో సంపాదించండి అని తదితర అంశాలపై సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలలో బడ్బులు మాయం చేస్తారని ప్రజలు గమనించాలని ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే సంబంధిత బ్యాంక్ అధికారులను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

# అందరినీ ఆశీర్వదించేది ప్రభువే..

**–దేవుడంటేనే ధర్మం..ధర్మం అంటే ఒకరికి సహాయపడటం**

**–ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో నడవాలి...పీఠాధిపతి పద్మారావు**

**–చిన్నగోపతి సి ఎస్ ఐ చర్చి 27వ వార్షోత్సవం**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని చిన్నగోపతి గ్రామంలోని సి ఎస్ ఐ చర్చి 27వ వార్షోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ధక్షణ ఇండియా సంఘం డోర్నకల్ పీఠాధిపతులు,బిస్సఫ్(తంఢ్రిగారు)రెవరెండ్ కె పద్మారావు ముఖ్యాధితిగా హాజర్యె్యారు.చిన్నగోపతి గ్రామానికి చేరుకున్న బిసప్ పద్మారావుకి చర్చి సంఘస్తులు,మహిళలు,నిర్ధారణ తీసుకునే యువతి, యువకులు పెద్ద ఎ త్తున స్వాగతం పలికారు.జై జై లు కొడుతూ బిస్సఫ్ పై పూలవర్షం కురిపించారు ఉరీరి ప్రారంభం నుండి చర్చి వరకు బారులు తీరిన జనం మధ్య జై జై లు పలుకుతూ క్రీస్తు రాజుకు జై అంటూ రోడ్ వెంట ర్యాలీ గా సాగింది.చర్చి వద్దకు చేరిన బిస్సఫ్ డా,,రే కె.పద్మారావు,సతీమణి విజయ కుమారికినీ చర్చిలోకి స్వాగతం పలికారు.అనంతరం ఆయన ప్రభు సన్నిధిలో సంఘాస్తులను ఆశీర్వదిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బిసఫ్ రే,,డాక్టర్ కె.పద్మారావు సంఘస్తులను ఉద్దేశించి సందేశం ఇస్తూ దేవుడనేవాడు ఎక్కడో లేడనీ మనమధ్య,మనం చేసే మంచి పనిలో శాంతియుత మార్గం ఎంచుకున్న ప్రతి ఒక్కరిలో వుంటాడన్నారు.దేవుడంటేనే ధర్మం. .ధర్మం అంటే ఆపదలో వున్న వారికి సహాయ పడటం మంచిదని ప్రతి ఒక్కరూ ఏసు క్రీస్తు ప్రేమను పొంధాలని ఆప్రభువు చెప్పిన సందేశాన్ని అందరు పాటించాలన్నారు.

వార్షికోత్సవం సందర్భంగా ప్రతి ఆదివారం నిర్వహించే స్కూల్ భవనాన్ని బిస్సఫ్ చేతులమీదుగా ప్రారంభించారు.27వ వార్షకో త్సవం కార్యక్రమానికి చుట్టుపక్కల వున్న సంఘా స్తులు, బంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు, ఆడబిడ్డలు హాజరు కావడంతో గ్రామంలో సందడి నెలకొంది.

ఎడాధికొక సారి నిర్వహించే కార్య్ర కమానికి భారీ జన సమూహం వల్ల గ్రామమంతా పండగ వాతావరణం తలిపించింది. చర్చి చైర్మన్ రె,,డి.విజయారాజు అధ్యక్షతన జరిగిన ఈ 27వ వార్షోత్సవం కార్యక్రమంలో ఖమ్మం గ్రూప్ చర్చ్ కౌన్సిలర్ చైర్మన్ రమేష్,ఫాస్తేట్ సెక్రటరీ గుడిమల్ల. దేవసహాయం, ట్రెజరర్ జూపూడి .ప్రవీణ్ కుమార్,డైసన్ కౌన్సిల్ నెంబర్ గుడిమళ్ళ. రవికిషోర్ కమిటి సభ్యులు లింగాల .విజయరాజు, కురెల్లి.దేవదాసు, బొలమాల.కనకవల్లి, కంటేపూడి.రూతమ్మ,లింగాల. అన్నపూర్ణ,కొమ్ము.జ ాన్,కురెల్లి .రమాదేవి, గొర్రిముచ్చు.ప్రసన్న,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నేడు లిటిల్ ఫ్లవర్ చర్చి దేవాలయం ముఖ ద్వారం భూమి పూజ చేయనున్న విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోష్



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 25 :** పట్టణంలో గల లిటిల్ ఫ్లవర్ చర్చి దేవాలయ ముఖ ద్వారానికి చర్చి ఫాదర్ సురేష్ జోష్ ఆదివారం భూమి పూజ చేయనున్నట్లు సంఘస్తులు తెలిపారు అందులో భాగంగా ఈ ముఖ ద్వారం 18 అడుగుల ఎత్తు వరకు స్లాబ్ వేసి అట్టి వేసిన స్లాబు పైన క్రీస్తు ప్రభువు పాదాలను ఏర్పాటు చేసేందుకు ఆరు అడుగుల ఎత్తుగల దిమ్మన కూడా ఏర్పాటు చేసి ఆ దిమ్మపైన సుమారుగా 25 అడుగులు ఎత్తు వరకు వేసి 50 అడుగుల ఎత్తు గల దివ్య కారుణ్య క్రీస్తు ప్రభువు స్వరూపమును ఫాదర్ సురేష్ జోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయుట కొరకు ఇట్టి భూమి పూజను ఏర్పాటు చేయటం జరుగుతుందని ఇట్టి నిర్మాణ కార్యక్రమానికి ఆర్థికంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆ దివ్య కారుణ్య క్రీస్తు ప్రభువు ఆశీస్సులు ప్రతి ఒక్కరూ పొందాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోష్ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంను, మన విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోష్ గారి ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరుకుంటూ నాము, ఈ ముక ద్వారాన్ని భూమి మీద నుండి 18 అడుగుల ఎత్తు వరకు స్లాబు వేసి ఆ స్లాబు పైన ప్రభు పాదాలను ఏర్పాటు చేసేందుకు ఆరు అడుగులు ఎత్తు గల దిమ్మను ఏర్పాటు చేసి ఆ దిమ్మ పైన 25 అడుగుల వెరసి 50,అడుగులు ఎత్తు గల దివ్య కారుణ్య యేసు ప్రభువు స్వరూపమును సురేష్ ఫాదర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయట కొరకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది కావున ప్రతి ఒక్కరూ ఈ నిర్మాణ పనులలో ఆర్థికంగా భాగస్వాములు కావాలని ఆ దివ్య కారుణ్య ఏసుక్రీస్తు భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరుకుంటూనాము. ఇట్లు విచారణ గురువులు ఫాదర్ సురేష్ జోష్... సంఘ క్రైస్తవులు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

## ప్రతిజ్ఞ చేయించిన ఆర్డిఓ రాజేంద్ర గౌడ్



**కల్లూరు జనవరి 25**

**(సూర్య న్యూస్ )**

జాతీయ ఓటర్ల దినోత్సవం కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుండి విద్యార్థులు, అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు .ఓటు హక్కు యొక్క విలువను తెలియజేస్తూ ర్యాలీ గా వెళ్తూ నినాదాలు చేశారు. ఎన్ఎస్పి రింగ్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేంద్ర గౌడ్ విద్యార్థులు ,అధికారులతో ప్రతిజ్ఞ చేయించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటు వజ్రాయుధమని, 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కుకు అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాంబశివుడు, డిప్యూటీ తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, అంగన్వాడీ టీచర్స్, అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినమే గణతంత్ర దినోత్సవం

## –:యువజన కాంగ్రెస్ నాయకులు భయ్యా వినయ్ కుమార్..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కూసుమంచి మండల ప్రజలకి యువజన కాంగ్రెస్ నాయకులు భయ్యా వినయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు .డా,బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగను ప్రజలందరూ సగర్వంగా జరుపుకోవాలని శనివారం ఆయన పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినమే గణతంత్ర దినోత్సవమని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను,దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మహనీయ ఖలను గణతంత్ర దినోత్సవం నాడు గుర్తు చేసుకోవాలని కోరారు.ప్రజల పోరాటంతో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో నేడు కొలువు దీరిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటుందని వినయ్ కుమార్ తెలియజేశారు.అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని, ప్రజలే పాలకులనే జవాబుదారీతనంతో పని చేస్తుందని చెప్పారు.

# కాసాని ఐలయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** సిపిఎం పార్టీ ఉమ్మడి ఖమ్మంజిల్లా నాయకులు కాసాని.ఐలయ్య మరణం సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లా కు తీరనిలోటని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి.కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సుజాతనగర్ గ్రామం సర్పంచ్ గా పనిచేసి సమయంలో సమస్యల పరిష్కారం కొరకు పేదల పక్షాన పోరాడి ఐలయ్య పార్టీ అభివృద్ధికోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేస్తూ ఐలయ్య ఆరన్ మరణం చెందాడు.ఆయన ఆత్మ శాంతి చేకూరాలని గుర్తు చేసుకుంటూ కొంత సేపు మౌనం పాటించారు.కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప,సానుభూతి వ్యక్తం చేస్తు విప్లవ జోహార్లు అర్పించిన వారిలో మండల కార్యదర్శి కుటుంబరావు,కొప్పుల. కృష్ణయ్య,వేంకటేశ్వర్లు,బోయినపల్లి.శ్రీను,తాత. పద్మ,అన్నారపు. వేంక టేశ్వర్లు,అంజయ్య, దొడ్డపినేని.కృష్ణారావు, చింతపల్లి .ప్రసాద్, రాంబాబు,పుల్లూరు.వేంకటేశ్వర్లు ఐలయ్య కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

# అయ్యా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులారా బాల కార్మికులతో వెట్టి చాకిరీ ఏందయ్యా...?

**ఇతర రాష్ట్రాల బాల కార్మికులతో చెట్లు నరికిస్తున్న మార్కెట్ శాఖ అధికారులు**

**పర్యావరణం పేరుతో మొక్కలు నాటారు క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో చెట్లను అమ్ముకున్నారు**

**వృక్షో రక్షిత రక్షితః అన్న పదం వ్యవసాయ శాఖ అధికారులకు వర్తించదా..?**

**ప్రభుత్వాలు మారితే పర్యావరణ చట్టాలు కూడా మారుతాయా..?**

**చెట్లను వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన వ్యవసాయ శాఖ చెట్లను అమ్ముకోవడమేంది...?**





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీతనం గా ఉంటూ చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కలిగిస్తూ చైతన్య పరచాల్సిన అధికారులే చట్టాలను ఉల్లంఘిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి బాల కార్మికులను తీసుకొచ్చి పనులు చేపించడం ఏంటని..? అలాగే గత ప్రభుత్వంలో హరితంలో నాటిన మొక్కలను టెండర్ ప్రక్రియలో అమ్ముకోవడం, ప్రకృతిని విధ్వంసం చేయడం ఏంటని..? ప్రకృతి ప్రేమికులతో పాటు విద్యావంతులు మేధావులు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే... చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులో గత ప్రభుత్వంలో హరితహారంలో బాగంగా అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, గ్రామస్తులందరితో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రమాణం చేసారు అంతవరకు బాగానే ఉంది. ప్రస్తుతం ఉన్న ఈ ప్రభుత్వంలో మార్కెట్ యార్డు క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో గత ప్రభుత్వంలో హరితహారంలో నాటిన జామాయిల్ మొక్కలను టెండర్ ప్రక్రియన అమ్ముకోవడమే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి ఆదివాసి గిరిజన బాల కార్మికులను తీసుకువచ్చి ఆ మొక్కలను నరికి వేయిస్తున్నారు.. దింతో ఇది చూసిన పర్యావరణ ప్రేమికులతో పాటు మేధావులు, విద్యావంతులు, సైతం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తీరుపట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న నాయకులే నేడు ప్రజా పాలన ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగటం మరో విశేషం.. ఇదంతా మంత్రులకు తెలిసే జరుగుతుందా..? లేక మార్కెటింగ్ శాఖ అధికారులు సొంత నిర్ణయంతో జరుగుతుందో అన్న విషయం ప్రశ్నార్ధకంగా మారింది.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పర్యావరణ చట్టాలు, లేబర్ యాక్ట్, లు మారుతాయా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రతిరోజు పట్టణ ప్రాంతాల్లో, గ్రామాల్లో, బాల కార్మికులు పనిచేయకుండా చూడాల్సిన లేబర్ ఆఫీస్ అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం కూడా ఆశ్చర్యంగా ఉందన్నారు.. ఏది ఏమైనా ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి బాల కార్మికులను తీసుకొచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్న అధికారులతో పాటు వాటికి సంబంధించిన గుత్తేదారులపై కూడా లేబర్ యాక్ట్ చట్టం కింద కేసులు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని మండల ప్రజలతో పాటు విద్యావంతులు మేధావులు పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు....

### చట్టాలను అమలు చేసే అధికారులే రూల్స్ అతిక్రమించడం సిగ్గుచేటు

**భోగి కృష్ణయ్య మాజీ బిజెపి మండల అధ్యక్షుడు**



ప్రభుత్వ అధికారులు కార్మిక చట్టాలు, లేబర్ యాక్ట్, ను పగడ్బందీగా అమలు చేయాలి. కానీ కొత్తగూడెం వ్యవసా మార్కెట్ యార్డు అధికారులు చట్టాలను ఉల్లంఘించి బాల కార్మికులతో పని చేయించడం సిగ్గుచేటు, అధికారులే ఇలా





చేస్తే ఎలా.. బాల కార్మికులతో పనిచేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, లేబర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి.

### గిరిజన పిల్లలతో పనులు చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**వరికూటి వెంకట్రావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



అభం శుభం తెలియని ఆదివాసి గిరిజన పిల్లలను రాష్ట్రాలు దాటించి తీసుకొచ్చి ఇక్కడ పనులు చేయించడం ఏంటి.. ఇక్కడ స్థానికంగా ఉన్న కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన అధికారులు అది చేయకపోగా అభం శుభం తెలియని గిరిజన పిల్లలతో చెట్లు నరికించడం దారుణం. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ అధికారులను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేసి లేబర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి.

### పిల్లలను తీసుకువచ్చిన గుత్తేదారులను వెంటనే అరెస్టు చేయాలి

**ఇనుముల పిచ్చయ్య బిఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు**



ఉపాధి పేరుతో బాల కార్మికులను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి చెట్లు నరికే పనులు చేయిస్తున్న గుత్తేదారులను, అలాగే వారిని ప్రోత్సహించి మార్కెట్ యార్డ్ లో చెట్లు నరికిస్తున్న మార్కెట్ యాడ్ అధికారులపై కూడా బాల కార్మికుల నిర్మూల యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. అలాగే మార్కెట్ యార్డ్ అధికారులను విధులనుంచి సస్పెండ్ చేయాలి.

# జటంగి వెంకన్న (జెకె)ఆశయాల సాధనకై పోరాడాలి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** జటంగి వెంకన్న(జేకే) ఆశయాల సాధనకై పోరాడాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లెందు మండల పరిధిలోని సుభాష్ నగర్, బుజ్జాయిగూడెం, కొమ్ముగూడెం గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసిన అమరుడు జటంగి వెంకన్న సంతాప సభలలో వారు పాల్గొని మాట్లాడారు. జటంగి వెంకన్న పోలారంలో గ్రామపంచాయతీ కరోబారుగా విధులు నిర్వహిస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ స్థాపనలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. గ్రామపంచాయతీ యూనియన్ కు రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా జిల్లా అధ్యక్షులుగా, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు.తన అంగ వైకల్యాన్ని లెక్కచేయకుండా నిత్యం యూనియన్ అభివృద్ధి కోసం,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశాడన్నారు.గత సంవత్సరం జేఏసీ నిర్వహించిన 34 రోజుల సమ్మెలో కార్మికులను సమ్మెలో



నిలబెట్టడానికి తీవ్రంగా కృషి చేశారని అన్నారు. జటంగి వెంకన్న కార్మికుల కోసం చేసిన కృషి, పట్టుదలను మననం చేసుకొని యూనియన్ అభివృద్ధి కోసం పనిచేయడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరుడు జటంగి వెంకన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కారంగుల కిరణ్,చింతల భాగ్యలక్ష్మి, జీ.వి.సత్యనారాయణ,భూక్య తిరుపతి, పి.వీరబాబు,టీ. సుమలత,చింత శ్రీను, కొండ నిఖిల్,సూర్ణపాక ప్రవీణ్ కుమార్,పద్మ, శ్రీను,ప్రేమ్,చిట్టిబాబు, పెద్దులు,రాజు, వెంకటేశ్వర్లు,అశోక్ లక్ష్మీపతి,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి.ఎస్.ఐ చర్చి నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరంను కోరిన దొడ్డ డానియల్,కమిటీ సభ్యులు

**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక మిషన్ స్కూల్ గ్రౌండ్‌బిప్రాంతంలో నూతన సి.ఎస్.ఐ చర్చి నిర్మాణానికి సహకార అందించాలని, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొడ్డ డానియల్, సి.ఎస్.ఐ చర్చి కమిటీ సభ్యులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను శనివారం కోరారు. నూతన సిఎస్ఐ చర్చ నిర్మాణం జరుగుతున్న ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు చర్చి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని దగ్గర నుండి కమిటీ సభ్యులు చూపించడం జరిగింది. చర్చి నిర్మాణానికి సహకరించాలని కమిటీ సభ్యులకు స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రభుత్వంతో మాట్లాడి సహకరించేందుకు ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి పాస్టర్ పి జానుబాబు రావు, టి యేసు రత్నం,కె జయరాజ్, డి.నవీన్,జి ఏలియా,పి.వన సీమన్, కోట మోసయ్య, ప్రణయ్, మేరీ జీవమని, కాంతమ్మ, సరోజ, కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్



పార్టీ పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోల్ల సూర్య, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగఎస్కె.సలీం, ఎండి.అరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

### నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా ముగ్గులు వేసిన అధికారులు






**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆధ్వర్యంలో నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా ముగ్గులు వేసారు. అనంతరం గ్రామస్తులు, కార్యాలయం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 1950 లో భారత ఎన్నికల సంఘం స్థాపన దినాన్ని పురస్కరించుకుని. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పై యువతకు అవగాహన పెంచడం, 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, గానుగుపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట బిఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా?



పినపాక సూర్య (మేజర్ న్యూస్)– జానంపేట గ్రామ సభలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం జానంపేట పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ మాట్లాడారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. 2023 సంవత్సరంలో ఎవరు అధికారంలో ఉన్నారో తెలుసుకోవాలని, ఉపాధి హామీ పథకంలో అవినీతి చేసింది బిఆర్ఎస్ పార్టీ కదా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లుల విషయంలో బిఆర్ఎస్ నాయకులు అల్లరి చేయాలనుకున్నారన్నారు. జానంపేట గ్రామపంచాయతీలో 430 మంది అర్హులను గుర్తించామన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక లబ్ధిదారునైనా గుర్తించారా.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ నాలుగు పథకాలు ప్రజలకు అందితే తమ ఉనికి కోల్పోతారని ఆడుతున్న నాటకాలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలు అందిస్తుంటే అభివృద్ధి చేస్తుంటే వద్దు అంటున్నారు కానీ ఇందిరామ రాజ్యంలో ప్రతి అర్హుడికి అభివృద్ధి పథకాలు అందించే వరకు కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. గ్రామ సభలో ప్రకటించిన 430 ఇందిరమ్మ ఇల్లులు అర్హులకు దశలవారీగా ఇల్లు ఇవ్వడానికి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జానంపేట పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

### గుండాల ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో ప్రచారం

### ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి -పిడిఎస్యు




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలం పట్టణం బత్తుల నగర్(శుభం ఫంక్షన్ హాల్) లో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి సారించడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించారని అన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్లను నియమించలేని పరిస్థితి ఉందని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారు అని అన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పిడియస్‌యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫియా, అఖిల, హర్ష శ్రీ, శృతి అనిల్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ సేవ చేయడం ఒక అదృష్టం



14 వార్డు కౌన్సిలర్ సంద బిందు ప్రవీణ్

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఎటువంటి రాజకీయ అనుభవం లేని తనకి 14వ వార్డు కౌన్సిలర్గ పోటీ చేసే అవకాశం లభించినందున పోటీ చేశానని తెలిపారు. 14వ వార్డు ప్రజలు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో కౌన్సిలర్గ గెలిపించారని తెలిపారు. ప్రజలకు ప్రజాసేవ చేయడం తనకు ఎంతో ఇష్టమని అదృష్టమని సదా బిందు ప్రవీణ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అరి సింగ్ నాయక్ అవకాశంతో రాజకీయంగా ఎంతో నేర్చుకున్నాను అని అన్నారు.ప్రజలకు పథకాలపై, వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించానని కౌన్సిలర్ పదవిని దేవుడిచ్చిన అదృష్టంగా భావించానని తెలిపారు.14 వార్డ్ వెనుకబడ్డ ప్రాంతంగా ఉండడం మూలంగా అభివృద్ధి చేయాలని తలంచిన తనకు ఎమ్మెస్సీ బీఈడీ చదువుకున్న నాకు 14వ వార్డు అభ్యర్థిగా బీఫామ్ అందుకొని భర్త ప్రవీణ్ (కోల్ ట్రాన్స్పోర్ట్) కుటుంబ సభ్యుల, శ్రేయోభిలాషుల సహకారంతో మొదటిసారిగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరిగినదన్నారు.పదిమంది అభ్యర్థులు పోటీలో ఉండగా కారు గుర్తుపై భారీ మెజారిటీతో 14వ వార్డు కౌన్సిలర్ గా ప్రజల ఆశీస్సులతో విజయం సాధించడం జరిగినదన్నారు. అసలు ఎటువంటి రాజకీయ అనుభవం లేని నాకు కొన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ నేను గెలిచిన నాటి నుండి వార్డు ప్రజల మధ్యలో వారి ఇంటిలో మనిషిగా అందరితో ప్రేమగా పలకరిస్తూ ఐదు సంవత్సరాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినదన్నారు. 14వ వార్డుకి పరదేశిబస్తీ (14,15 బస్తి) అనే పేరు కూడా గలదని, ఒకప్పుడు పరదేశి బస్తీ అంటే ఆటోలు రావడానికి కూడా వెనకడుగు వేసేవారని, చిమ్మ చీకటిగా ఆ ప్రాంతం అంధకారంలో ఉంటుందని అదంతా స్లమ్ ఏరియా అని, లైట్లు ఉండవు రోడ్లో ఉండవని ఆటో వారు కూడా ఆలోచించేవారని తెలిపారు.ఒకప్పుడు సింగరేణి రా వాటర్ పై ఆధారపడి జీవించే వార్డుగా అలాంటిది బృహత్తరమైన ఆలోచనతో మిషన్ భగీరథ వాటర్ రోజు విడిచి రోజు ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఒకప్పుడు బిందెలు పట్టుకొని మోసుకొని ఇబ్బందులు పడే వారని,అసలు కొన్ని ప్రాంతాలలో మున్సిపాలిటీ పైపులైను,నీరే తెలియదన్నారు. అలాంటి వార్డులో 98% మిషన్ భగీరథ పైప్ లైన్ కూడా వేయించడం జరిగినదని,అలాంటి 14 వార్డు ను శాయ శక్తుల అభివృద్ధి పదం లో మిగతా వార్డులతో పోటీపడి శానిటేషన్ విభాగంలో గాని, వీధిలైట్ల విషయంలో కానీ, మంచినీరు ఇప్పించడంలో గాని ఎక్కడ కూడా కాంప్రమైస్ కాకుండా ప్రజల అవసరాలకు దృష్టిలో పెట్టుకొని ఎప్పుడు పనులలో పోటీ పడుతూ పనులు చేపిస్తూ ఉండేదాన్నని తెలిపారు. చేపట్టిన పనులలో డాక్టర్ రవి సందు, శిథిలావస్థలో ఉన్న తారు రోడ్డు తొలగించి రామ్ కుమార్ షాప్ వద్ద నుండి కౌన్సిలర్ ఇంటి వరకూ సీసీ రోడ్డు వేయించడం జరిగినదన్నారు..డి బ్లాక్ నుంచి హనుమాన్ గుడి వరకు గల రోడ్డు, లోద్ పద్మ సందు, రోడ్డు స్కూలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ రోడ్లు



నిర్మించడం జరిగినదన్నారు.సైడ్ డ్రైనేజీ కొంత అవకాశం, నిధులు ఉన్నప్పుడల్లా వార్డ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగినదని పేర్కొన్నారు.కరెంటు పోల్స్ లేక చీకటిగా ఉన్న మూడు లైన్లలో కొత్త కరెంటు పోల్స్ వేయించి లైట్లు వేపించడం జరిగినదన్నారు.ప్రతి గల్లీ గల్లీ కూడా ఎప్పటికప్పుడు తిరుగుతూ ప్రజలలో మమేకమై ఉండడం జరిగినదని,కరోనా సమయంలో వార్డు ప్రజలకు ధైర్యం ఇస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినదని తెలిపారు.దోమల మందు, బ్లీచింగ్ పౌడర్ ఎప్పటికప్పుడు శానిటేషన్ చేపించడం జరిగినదని, రోజువారి కూలీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాబట్టి దాతల సహాయంతో కూరగాయలు, నిత్యవసరాలు సమకూర్చడం జరిగినదని,రెండు సంవత్సరాలు కరోనా దెబ్బకి కొంత వెనుక పడడం జరిగినప్పటికీ సమస్య ఉన్న ప్రాంతంలో వాలిపోయి అధికారులతో మాట్లాడి అధికారులను పిలిపించి సమస్యలను పరిష్కరించే దానిని.ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉన్నదన్నారు.ఈ ఐదు సంవత్సరాల పాలనలో 14 వార్డు ప్రజల మేలు మరవలేనిదని అవకాశం ఇస్తే మళ్లీ పోటీ చేస్తానని ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం ప్రజా సేవ చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## ఈనెల 31న ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభ



ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ పి ఎస్ డబ్ల్యు రీజియన్ అధ్యక్షులు పి సతీష్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 31న ఇల్లెందులో జరుగు టియుసిఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఈరోజు వివిధ డిపార్ట్మెంట్లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో పి ఎస్‌సి డబ్ల్యు ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్త గూడెం రీజియన్ అధ్యక్షులు పెద్ద బోయిన సతీష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో సుమారుగా దశాబ్ద కాలం పై నుండి కాంట్రాక్టు కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని వీరికి వేతనాలు పెంచడంలో మాత్రం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.సింగరేణి లో పర్మనెంట్ కార్మికులతో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం వివక్ష చూపుతుందని కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ సింగరేణిలో చెల్లించకపోవడం సరైనది కాదన్నారు.నర్సరీ లాంటి కొన్ని డిపార్ట్మెంట్లలో కనీస వేతనాలు, సీఎం పిఎఫ్, బోనస్ లాంటి తదితర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు నేటికి కల్పించకపోవడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని హామీని ఇచ్చి, అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిన వేతనాలు పెంచకపోవడం సరైనది కాదన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, కనీస వేతనాలు, సీఎం పిఎఫ్, బోనస్ లాంటి తదితర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు అమలు కాని డిపార్ట్మెంట్లలో తక్షణమే అమలు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటుందని ఈ మహాసభకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శంకర్ నాగమ్మ మానెమ్మ రాధ.దేవి, శారద. రోజా. ధనలక్ష్మి. రాజేష్. రాజేశ్వరి. మల్లేష్. ఉమేష్. అస్లీ. కాంతి. రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు నూతన దుస్తుల పంపిణీ





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలపరిధిలోని పెనగడప పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు రూ 70 వేల విలువ చేసే నూతన వస్త్రాలను శనివారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తాటిపల్లి సేవ ట్రస్ట్ అధ్యక్షుడు తాటి పిల్లి శంకర్ బాబు మాట్లాడుతూ తన తండ్రి స్థాపించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు వెయ్యి మందికి వస్త్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో వాష్ రూంలు నిర్మాణం కోసం రూ 15 వేల అందజేశారు. షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యా దానం మిన్న అని, పేద విద్యార్థులకు చదుకు సహాయం చేస్తున్న తాటిపల్లి సేవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినులకు 60 మందికి నూతన వస్త్రాలతో పాటు వాష్ రూమ్ ల బాగు చేయడానికి సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, కరీం, శాంతి శ్రీ, సరస్వతి, శ్రీనివాస్, బాలు, ప్రేమ్ కుమార్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# 75 గజాల ఇళ్ల స్థలాల ప్రాంగణానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం

## బోర్డును ఆవిష్కరించిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – గృహ లక్ష్మీ పథకం కింద పాత కొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ల ప్రాంతంలో 75 గజాల స్థల ప్రాంగణానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణ బోర్డును కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపు సీతా లక్ష్మి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జములయ్యలు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కొత్తగూడెం మున్సిపల్ సాధారణ సమావేశంలో గౌరవ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సమక్షంలో 36 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఈ ప్రాంతానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం చేయాలని తీర్మానం చేయడం జరిగిందని, గతంలో మాజీ శాసనసభ్యులు టైంలో ఇళ్ల స్థలాల అర్హులను గుర్తించడం జరిగిందని ఇప్పుడున్న మన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో 807 మంది లబ్ధిదారులకు హద్దులు నిర్ణయిస్తూ రాళ్లు పాతి వారికి ఇళ్ల స్థలాలను అందించడం జరిగిందన్నారు. నేడు మన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సహకారంతోనే కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ పేరు ఏ పార్టీకి సంబంధించింది కాదని, స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ పేరు పెట్టడం అందరికీ ఆమోదయోగ్యమైందని భావిస్తున్నామని వారు అన్నారు. ఈ ప్రాంతంలో గృహ నిర్మాణం




చేసుకోని ఇంటి నెంబరు తీసుకోవాలంటే ఈ ప్రాంతానికి ఒక పేరు ఉండాలని భావించి 36 మంది కౌన్సిలర్ల ఆమోదంతోఈ నిర్ణయాన్ని తీసుకొని ఈ ప్రాంతానికి భగత్ సింగ్ నగర్ గా నామకరణం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ పేరు నామకరణం చేయడం పట్ల 36 వార్డుల నుండి వచ్చినటువంటి లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ పేరు పెట్టడం ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కేశం శెట్టి సుజాత ,కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, కోలాపూర్ ధర్మరాజు, బండి నరసింహా, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్, అంబుల వేణు ,తంగెళ్ల లక్ష్మణ్, మోరే రూప, వణిచర్ల విమల, తలుగు అనిల్, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, మోరే రమేష్, కేశం శెట్టి విజయ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాసాని ఐలయ్య కన్నుమూత



## మృతికి సంతాపం తెలిపిన పలు రాజకీయ పార్టీల నాయకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**– సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య(75)శనివారం గుండెపోటుతో కన్నుమూసారు. సుజాతనగర్ ఆయన నివాసంలో ఒక్కసారిగా ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అసుపత్రికి తరలించే సమయంలోనే ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఆయన మరణించిన సమాచారం తెలిసిన పలు రాజకీయ పార్టీల నాయకులు ద్విగ్భ్రాంతికి లోనయ్యారు. ప్రజా ఉద్యమాల నాయకున్ని కోల్పోయమని అన్నారు. రైతు,రైతు కూలీల కొరకు ఐలయ్య అలుపెరుగనిపోరాటం చేసారని తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు చావా వెంకటరామారావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా మండల కార్యదర్శి బానోత్ ధర్మ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వలోజీ రమేష్,బీఎస్పి మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు తదితరులు ఐలయ్య మృతికి సంతాపం ప్రకటించారు.

# కాంట్రాక్టు కార్మికుల సభను జయప్రదం చేయండి– టీయుసిఐ

## సింగరేణి హైటెక్ కాలనీలో కరపత్రాల ఆవిష్కరణ

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి, సింగరేణి హైటెక్ కాలనీ సివిల్ ఆఫీస్, కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభకు ముద్రించిన, కరపత్రాల ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభలో టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి, జరుపుల సుందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఏరియా నాయకుడు షేక్ షఫీ పాల్గొని మాట్లాడుతూ,.... ఈనెల 31న ఎల్లన భవనం ఇల్లందులో జరుగు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల మహాసభకు సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో గత ఏడేళ్లుగా సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెరుగుదల లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బంది



పడుతున్న సమస్యల మీద, 2021 నుండి కార్మికుల జీతం నుండి కట్ చేసిన సీఎం పీఎఫ్ లెక్కలు చూపకపోవడం వలన, కార్మికులు డ్యూటీకి రాకపోతే పెనాల్టీలు వేస్తున్న దానిపై చర్చించి, పోరాట రూపాలను ఎంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు. కార్మికులు మహాసభకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. శివయ్య, సూర్య, నాగమణి, జ్యోతి, బాలు, ఉప్పలయ్యా, సలీం, ప్రసాద్, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలోని మంగళబోడు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న మంగళబోడు గొత్తి కోయల గ్రామంలో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య చికిత్సలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో ఉన్న గర్భిణీలకు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి వైద్యాధికారిని మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లలను, వృద్ధులకు, సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యుక్త వయసు వచ్చిన బాలికలకు మంచి పోషకాహారం అందించడం వల్ల వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉంటారని తెలియజేశారు. ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, ఎమ్.ఎల్.హెచ్.పి హారిక, హెల్త్ అసిస్టెంట్ రాందాస్, ఆరోగ్య కార్యకర్త భవాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– వివిధ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ చిన్నప్పయ్య తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు 2024–25 విద్యా సంవత్సరం లో అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా కారేపల్లి జూనియర్ కళాశాలను ఆయన శుక్రవారం నాడు సందర్శించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నోముల విజయకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేసారు. ఇంటర్మీడియట్ అనంతరం డిగ్రీ కోర్సులో జాయిన్ అయ్యే క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు ను మొదటి ఆప్షన్ గా ఎంచుకోవాలని, అందుకు గల కళాశాల వివరాలు తెలియజేస్తూ కళాశాలలో అత్యంత అనుభవము, ఉన్నత విద్యలో పరిశోధన చేసి డాక్టరేట్స్ అత్యధికముగా కలిగిన అధ్యాపక బృందము , సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతంగా విద్యాబోధన చేయగల బృందం కలదని, కళాశాల సువిశాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులతో, సైన్స్ విద్యార్థులకు విలువైన ప్రయోగశాలలు, వర్చువల్ క్లాస్ రూమ్స్ ,డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ ,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత స్కాలర్ షిప్ సదుపాయాలు ఉన్నాయని అదే విధంగా కళాశాల సమీపంలోనే మహిళా విద్యార్థులకు వసతి గృహము, సువిశాల క్రీడా ప్రాంగణం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అత్యంత విలువైన వ్యాయామ శాల కలవని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు బస్సు సౌకర్యం కలదనని, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి బోధన తో పాటు అనేక అంశాలలో కార్యక్రమాలు నిర్వహణ, విద్యార్థుల యొక్క ప్రతిభను గమనించి వారిని వివిధ స్థాయిలలో జరిగే పోటీ పరీక్షలకు ఎంపిక చేసి పంపడం, క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత కళాశాల ఇస్తుందని అన్నారు. కావున విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పై విషయాలను చర్చించి డిగ్రీ కళాశాలలో చేరి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఈ కళాశాలలో ఒక వేదికగా చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు,డాక్టర్ రాకేశ్ శ్రీరామ పాల్గొన్నారు.

## దశదినకర్మకు సిపిఐ ఆధ్వర్యంలో బియ్యం వితరణ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల కాలంలో గుండాల మండల కేంద్రానికి చెందిన కొప్పుల శ్రీను అనారోగ్యం రీత్యా మరణించడం జరిగింది. వారి దశదినకర్మల్లో భాగంగా హాజరై వారి కుటుంబానికి భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ అధ్వర్యంలో ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్త పరుస్తూ 50 కేజీల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్,గడ్డం శ్రీనివాస్, ఎస్కే షాహిద్, ఎస్కే సమీర్, కొప్పుల పవన్‌కళ్యాణ్,వుకే సమ్మయ్య,దాశరథి, చందు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగమే మన బలం..

### సీఎండీ ఎన్.బలరామ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** 76వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీన్ని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏఈడబ్ల్యు సి ఏ నూతన క్యాలెండర్ , డైరీలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రికొత్తగూడెం జిల్లాకేంద్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం. (ఏఈడబ్ల్యు సి ఏ)–2025, సంవత్సర నూతన క్యాలెండర్ , డైరీలను భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఈడబ్ల్యు సి ఏ రాష్ట్ర అధ్యక్షులు తెల్లం. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెండెకట్ల. కృష్ణయ్య, ఆర్గనైజింగ్, సెక్రటరీ, బుగ్గా. రామనాథం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా అధ్యక్షులు, పొలెబోయిన. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, ఈసాల. కృష్ణయ్య,ఆదివాసీ అడ్వాకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అరేం. పాపారావు ఏఈడబ్ల్యు సి ఏ, సీనియర్ నాయకులు బెండబోయిన. తాతారావు, పోలేబోయిన. రామయ్య, పెండెకట్ల. ప్రకాష్, కుంజా. సందీప్,జవ్వాజి. ప్రణయ్ కుమార్,బొల్లిపల్లి. నరేష్, సర్పపాక. కృష్ణయ్య, నారం. కావ్య,పూనెం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చెక్కుల పంపిణీ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన వాగబోయిన నరసింహారావు, కొడవటంచ గ్రామానికి చెందిన అనంత కుమార్, అల్లపల్లి మండలం రాయపాడు గ్రామానికి చెందిన తుమ్మ లక్ష్మి అనే దివ్యాంగులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను శనివారం మణుగూరులో అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ దివ్యంగులు ఎవరూ మనో ధైర్యం కోల్పోగూడదని వారి సొంత వ్యాపారాల కోసం గాని, ఉపాధి కోసం గాని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి అండగా నిలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గుండాల మండల పి ఎస్ ఆర్, పి వి ఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ ఎస్ కె ఖధీర్, ఆళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసం శ్రీకాంత్, పల్లపు రాజేష్, బొంగు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జటంగి వెంకన్న ఆశయాల సాధనలో పోరాడుదాం – ఐఎఫ్‌టీయూ



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)–** జటంగి వెంకన్న కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని ఆయన ఆశయాల సాధనలో కార్మికులంతా పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య అన్నారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ పిలుపుమేరకు కొత్తగూడెం రైటర్ బస్తి కార్యాలయంలో జటంగి వెంకన్న సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జటంగి వెంకన్న చిత్రపటానికి ముందుగా నివాళులర్పించడం జరిగింది. ఈ సంతాప సభకు ఐఎఫ్‌టియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ అధ్యక్షత వహించగా సీతారామయ్య మాట్లాడుతూ జటంగి వెంకన్న ఈనెల 17న రాత్రి అనారోగ్యంతో ఖమ్మంలో మృతి చెందాడని ఆయన అన్నారు. జటంగి వెంకన్న తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. గ్రామపంచాయతీ కార్మికుల 34 రోజులు జరిగిన సమ్మె రాష్ట్ర,జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తిరిగి సమ్మె విజయవంతానికి కృషి చేశాడు. పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలు ఇచ్చేవరకు అధికారులతో కొట్లాడాడు కార్మికుల కష్టాలు తెలిసిన వ్యక్తి కార్మిక హక్కులను కాపాడడంలో వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉన్నటువంటి వ్యక్తి ఇల్లందు మండలంలో అందరికీ సుపరిచితమైన వ్యక్తి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య కోసం ముందుండి తన వంతుగా పరిష్కరించేవాడు. కామ్రేడ్ జటంగి వెంకన్న ఏ అభివృద్ధి కోసం అయితే పట్టుదలతో కార్మికుల కోసం కృషి చేశాడో ఆ కార్మికుల హక్కుల కోసం నిరంతరం మనందరం పోరాడాలని అప్పుడే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ సంతాప సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు,జిల్లా వెంకటమ్మ, సురేష్, అలీముద్దీన్, సతీష్, రామకృష్ణ, నరసింహ, వెంకటయ్య, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## పద్మావతి ఖని మైన్‌ను సందర్శించిన జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలో రుద్రంపూర్ లోని పద్మావతి ఖని మైన్ జనరల్ మేనేజర్ (సేఫ్టీ) చింతల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైన్ లో పనిచేయు ప్రతి ఒక్కరు తప్పక రక్షణ సూత్రాలను పాటిస్తూ పని చేయాలని తెలియజేశారు. అలాగే సూపర్వైజర్స్ వారి దగ్గర పని పనిచేసే ఉద్యోగులకు తప్పక ఎస్ఓపి (సేఫ్ ఆపరేట్ ప్రొసీజర్) సిఓపి (కోడ్ ఆఫ్ ప్రాక్టీస్) లను తప్పక పాటించేలా చూడాలని తెలియజేశారు. అధికారులు, సూపర్వైజర్స్ మైన్ నందు పని చేసే స్థలాలను తనిఖీ చేసిన తర్వాతనే ఉద్యోగులను పనికి స్థలాలకు పంపించాలని తెలియజేశారు. అలాగే తప్పక రక్షణను పాటించాలని, రక్షణే ప్రధమమని తెలియజేశారు. ఎలక్ట్రిషన్, ఫిట్టర్ సూపర్వైజర్లకు షట్ డౌన్ ప్రొసీజర్స్ లాక్ అవుట్ ,ట్యాగ్ అవుట్ తప్పక పాటించాలని తెలియజేశారు. అధికారులు, సూపర్వైజర్లు సేఫ్టీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తిని సాధించాలని ఉద్యోగులకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఇంచార్జ్ ఏజెంట్ పద్మావతి ఖని ఎం. శ్రీ రమేష్, పద్మావతి ఖని మేనేజర్ శ్యాం ప్రసాద్, గని రక్షణాధికారి వి.వి.ఎస్.కే. కిషోర్ బాబు, అధికారులు సలీం, మచ్చ ప్రదీప్, పి. శ్రీకాంత్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాసాని మృతి చాలా బాధాకరం – టీడీపీ నేతలు. కనుకుంట్ల, కాపా



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు. కాసాని. ఐలయ్య మృతి చాలా బాధాకరమని కొత్తగూడెం నియోజకవర్గం టీడీపీ నేతలు. కనుకుంట్ల కుమార్, కాపా కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఐలయ్య మృతి పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, సిపిఎం పార్టీకి తీరని లోటని కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పాటుపడిన వ్యక్తి కాసాని ఐలయ్యని కొనియాడారు. కమ్యూనిస్టు శిఖరం కోల్పోయామని, కమ్యూనిస్టు సిద్ధాంతాల భావాలతోనే ఆయన జీవన ప్రయాణం ఆదర్శనీయం, వారి మృతి పట్ల కొత్తగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరఫున సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబనికి మనోధైర్యం ప్రసాదించాలని, భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు, సంతాపం తెలిపిన వారిలో కొత్తగూడెం నియోజకవర్గం టీడీపీ నేతలు, వడ్లమూడి పూర్ణ, కళ్యాణం లక్ష్మీపతి, కత్తి శ్రీను, గడ్డం ఆది బాబు,రాజ గౌడ్ ఎండీ.అక్బర్ పాషా, వెంకటేశ్వర్లు, దుర్గ గౌడ్, అప్పారావు, మన్నేపల్లి కోటయ్య, ఆనంద్,చారు గుండ్ల. దేవి ప్రసాద్, కొత్త సీతారాములు, నాగమౌళి, ఆర్కే ప్రసాద్, కిరణ్, ఉదయ్, విజయ్, తదితరులు సంతాపం తెలిపారు.

## ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం – బండారి”



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 35వార్డులో రాజీవ్ పేద ప్రాంత సమైక్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉంటానని నమ్ముకున్న జనం కోసం జీవితాంతం పనిచేస్తానని బండారి తెలిపారు. ఈ 5 సంవత్సరంలో నన్ను ఆదరించి అన్ని విధాల సహకరించిన వార్డ్ ప్రజానీకానికి, సోదరులకి, మిత్రులకు కార్యకర్తలాగ రుణపడి ఉంటారని తెలిపారు. 35 వార్డులో కొన్ని కోట్ల తోటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాను అభివృద్ధితోపాటు ప్రజలకి అన్ని విధంగా అండగా ఉంటానని తెలిపారు. మరి ఇంకొన్ని మిగిలి పనులు కూడా సంపూర్తిగా నిర్వహిస్తానని తెలిపారు. తమ వార్డులో కరోనా టైంలో ప్రాణాలు తెగించి ప్రజలకు చేయడం అదృష్టంగా భావిస్తున్ననన్నారు. అభివృద్ధిలో భాగంగా కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి 20 కుటుంబాల కు భరోసా కలిగించే అదృష్టంగా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ వారు కూడా ఘనంగా బండారి దంపతులను సత్కరించార. ప్రత్యేకంగా బండారి దంపతులను కందుకూరి గణేష్ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పేద ప్రాంత సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత , ఆర్పి రాజ్యలక్ష్మి, రూప బండారి,ఓబీలు మురళి కుమారి, ఆశా , ఏ. లక్ష్మి, కొత్తగూడెం గుడ్ కమిటీ అధ్యక్షులు వరలక్ష్మి, రాజేశ్వరి , టీ.రాధిక ,వనజ, సరోజ ,అనిత, శ్రీదేవి, దీపిక సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాలినడకన వైల్డ్ లైఫ్ అడవిని పరిశీలించిన డి ఎఫ్ ఓ ఎఫ్ డి ఓ




నాలుగు రేంజ్ పరిధిలో ఫారెస్ట్ సిబ్బందికి అడవులపై అవగాహన

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కిన్నెరసాని వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలో నాలుగు రేంజ్ లు కలిసి రేగళ్ల రేంజ్ పరిధి నుండి డిఎఫ్ఓ క్రిష్టగౌడ్ రేంజర్ జెశ్వంత్ ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలోను చాతకొండ రేంజ్ ఎఫ్ డి ఓ బి బాబురావు ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలోను ఆళ్లపల్లి రేంజ్ రేంజర్ కిరణ్ కుమార్ ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో రేంజ్ రేంజర్ కవిత మాధురి ఆధ్వర్యంలోనూను ఈ నాలుగు రేంజ్ ల ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో తమ తమ రేంజ్ ల ఆధ్వర్యంలో అడవి మార్గంలో కాలినడకతో అడవులను పరిశీలించుకుంటూ అడవిలో ఉన్న వన్యప్రాణు లో నీటి గుంటలు అడవిలో కట్టిన చెక్ డ్యాములను చెరువుకుంటలను పరిశీలించుకుంటూ రంగాపురం బేస్ క్యాంప్ చేరుకొని సమావేశంలో డిఎఫ్ఓ క్రిష్టగౌడ్ ఎఫ్ డిఓ బాబు మాట్లాడుతూ నాలుగు రేంజ్ పరిధిలో ఉన్న ఫారెస్ట్ సిబ్బందికి వైల్డ్ లైఫ్ అడవిలో ఉన్నటువంటి వన్యప్రాణులు వేటాడటం కొత్తగా మళ్లీ పోడు భూములు నరకడం అడివిలో ఉన్న వృక్షాలను నరకకుండా చూడాలని ముఖ్యంగా ఎండాకాలం వస్తున్న తరుణంలో అడవిలో నిప్పులు అంటించడం పై అవగాహన కల్పించారు. ఫారెస్ట్ సిబ్బంది కూడా ప్రజలలో అవగాహన కల్పించాలని అడివిలో వన్యప్రాణులను వేటాడటం కానీ ఉచ్చులు వేయడం కానీ కొత్త పోడు భూములను నరకడం కానీ నిప్పులు అంటించడం కానీ చేస్తే చర్యలు ఉంటాయని తెలియజేయాలని వారు అన్నారు. ఇదే కాకుండా ప్రజలు అడవిలో వృక్షాలు నరికితే రేపటి తరుణం లో మానవ జీవితానికి గాలి పీల్చడానికి కూడా వృక్షాలు ఉండవని మన అడవిని మనమే కాపాడుకోవాలని అడవిని రక్షించుకోవాలని వారు అన్నారు. ఇది ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో, జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్ తెలంగాణ రాష్ట్రపద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండరు 2025 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్గారు మాట్లాడుతూ ఉద్యోగులు సేవాభావం తో పనిచేస్తూ సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని ఉద్యోగులు ఒకరికొకరు సహకరించుకుని, నిరుపేదల అవసరాలకు సహాయంచేస్తూ వారికి అండగా ఉండేకార్యక్రమాలు చేస్తూ అందరిమన్ననలను పొందాలని పిలుపునిచ్చారు.తోటి ఉద్యోగులకు, పేద విద్యార్థులకు, పేద పద్మశాలీలకు కుటుంబాలకు చాలా ఉపయోగకరమైన కార్యక్రమాలుచేస్తున్నామని, రాష్ట్ర స్థాయిలో కూడా చాలా మంది దీని ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరంఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు, ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన వారిని సత్కరించటం జరుగుతుంది. రాష్ట్ర కార్యాలయం, అన్ని జిల్లా కార్యాలయాలలో మ్యారేజ్ బ్యూరో లునిర్వహిస్తున్నాము. పైన తెలిపిన సేవా కార్యక్రమాలు అన్ని కూడా ఉద్యోగులు సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నాము అని, ఇట్టి రాష్ట్ర పద్మశాలి సంఘానికి స్వంత కార్యాలయ భవనం కూడా హైదరాబాద్ లో కల్గివున్నది తెలియజేస్తూ పైన తెలిపిన కార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందుతున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంతుల లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్కి క్లుప్తంగా తెలియచేసారు.ఉద్యోగులు చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంతుల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొండ సర్వేశ్వర రావు, చిప్ప వెంకటరమణ,జాయింట్ సెక్రెటరీలు కొండి పద్మజ, పాసికంటి మాధవి (వరంగల్) లతో పాటు ప్రాథమిక సభ్యులు వేముల రాజేశ్వర్ ఇతర సంఘం సభ్యులు కుచన మనోహర్, వెంకట రత్నం,పిండిపోలు బుజ్జికన్నయ్య తదీతరులు పాల్గొన్నారు.

# కాసాని ఐలయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

## సిపిఎం లో సర్పంచ్ నుంచి రాష్ట్ర నాయకుడి వరకు ఎదిగిన ఐలయ్య

## నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన నాయకుడు

## జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ నివాళి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య అకాల మరణం సిపిఎం పార్టీ కి తీరని లోటని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తెలిపారు.శనివారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా గుండెపోటుతొ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిన ఐలయ్య పార్దివ దేహాన్ని కొత్తగూడెం సిపిఎం కార్యాలయం లో ఉంచారు.ఆయన పార్ధివదేహాన్ని సిపిఎం జూలూరుపాడు మండల కమిటీ సభ్యులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం డివిజన్ వ్యాప్తంగా సిపిఎం పార్టీ నిర్మాణంలో ఐలయ్య కీలక పాత్ర వహించారని,ప్రధానంగా జూలూరుపాడు మండలంలో చొప్పాకట్ల ఉద్యమం నుండి పాలేర్ల, పురుగుమందుల యజమానులు రైతులకు చేసే మోసలపై,జీతగాళ్ల,వ్యవసాయ కూలిలకు కూలీ రెట్ల పెంపు,పొడుభూముల సమస్యలపై అనేక పోరాటాలు చేసారని అన్నారు.ఐలయ్య భార్య లక్ష్మి తో కలిసి ఊరురా కంజార్లు కొడుతూ సిపిఎం పార్టీ నిర్మాణం చేసారని,నిత్యం ప్రజల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ,నిడారంబరమైన సాధారణ జీవితాన్ని గడిపారని అన్నారు.సుజాత నగర్ మెజార్ పంచాయితీ కి పలుమార్లు సర్పంచ్ గా ఎన్నికైయ్యారని,రాష్ట్ర నాయకులుగా తను నమ్మిన సిద్ధంతాన్ని వమ్ము చేయకుండా నీకచ్చిగా ప్రజల కోసం పనిచేసారని తెలిపారు.ఎలాటి ప్రలోబాలకు లొంగ కుండా ప్రజా సమస్యలే ప్రదానంగా పనిచేసిన వ్యక్తి ఐలయ్య అని,అయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని విప్లవ జోహార్లు అర్పించారు.ఐలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భానోత్ మధు, వల్లమల్ల చందర్ రావు, మాలోత్ రాములు, గోవింద్, దానయ్య, సీతారాములు, మౌలాలి, సొసైటీ చైర్మన్ బిక్షం,అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కొరకు మళ్ళీ రి సర్వే చేయాలి



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో అర్హులైన 20 కుటుంబాలలో ఉన్న మమ్ములను అర్హులై అన అర్హులుగా గుర్తించారని కావున మళ్లీ రీ సర్వే చేసి మాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని శనివారం స్తానిక ఎంపీడీవో డి శ్రీనుకు గ్రామస్తులు వినతి పత్రం సమర్పించడంజరిగింది. ఈ సంధర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... 23వ తారీఖున జరిగిన గ్రామసభలో మాకు ఇల్లు కట్టుకోవడానికి జాగల ఉన్న జాగాలు లేవన్నట్టు చూపడంతో మళ్లీ మా ఇంటి దగ్గర రీ సర్వే చేసి అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లులు కేటాయించాలని అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతి సాయిలు, నాతి దుర్గేష్ , నరెడ్ల శివకుమార్, అబ్బు రాంబాబు,సతీష్ వనపర్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ ఉద్యోగుల నూతనసంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన కలెక్టర్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలండర్ ను శనివారం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హబీబ్ అల్లా బేగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముంతాజ్ అలీ, అసోసియేట్ ప్రెసిడెంట్గ గౌ స్ పాషా , గౌరవ సలహాదారులు షేక్ సైదులు, ఉపాధ్యక్షుడు షేక్ జానీ మియా అదనపు కార్యదర్శి గౌస్ కోశాధికారి షేక్ యాకూబ్ సుధాకర్ ,కార్యవర్గ సభ్యులు , సర్వసభ్యులు అహ్మద్ షరీఫ్, ఆబీద్, అక్రమ్, యాసీన్, రియాజ్, తాజుద్దీన్,ఎం.ఎస్ ఖాన్, అన్వర్, ముస్తఫా, సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటర్ల దినోత్సవం



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా గ్రంథాలయ ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారుఈ మేరకు గ్రంథాలయ కార్యదర్శి వి అర్జున్ ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రజాస్వామ్య ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతాయని మతం జాతి కులం వర్గం భాష, ఇతర ఒత్తిళ్లకు లోను కాకుండా నిర్భయంగా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణిమృదుల, గ్రంథ పాలకులు నాగన్న విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందజేసిన తాటిపల్లి రోహిత్




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ విద్యార్థులకు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో సుమంగళి క్రియేషన్స్ కొత్తగూడెం అధినేత అయిన తాటిపల్లి రోహిత్ వారి తండ్రి అయిన స్వర్గీయ విశ్వంబాబు జ్ఞాపకార్థం విద్యార్థులకు స్కూల్ యూనిఫారంలు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల స్కూల్ విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలో అందించడం ప్రభుత్వ పాఠశాలలో అందరూ నిరుపేద మధ్యతరగతి కుటుంబంలో ఉన్న పిల్లలు ఉండడం వలన వారికి బట్టలు అందజేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఖాసీం పాషా, టీచర్లు నెహ్రూ, శ్రావణి, స్కూల్ విద్యార్థులు తల్లిదండ్రులు, సుమంగళి స్టాఫ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ విస్మరిస్తే నిలదీస్తాం.. దొండపాటి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రుణమాఫీని ప్రస్తావన లేకుండా విస్మరించాలని ప్రయత్నం చేస్తే ప్రభుత్వాన్ని రైతుల తరపున నిలదీస్తామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం రాత్రి అమ్మపాలెం గ్రామంలో వేంపటి. పరుశురాముల అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంగం అమ్మపాలెం గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రుణమాఫీ ఆశతో రైతులు ఫైనాన్స్ వడ్డీతో ప్రైవేటు అప్పులు తీసుకొచ్చిరెండు లక్షల పైనున్న బకాయిలు చెల్లించిన కూడా ప్రభుత్వం వారికి రెండు లక్షల రుణ మాఫీ చేయటంలో నిర్లక్ష్యం చేయటం సరైన కాదని రైతుల ఘోష చూడలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ 9 కుటుంబ డేటా ప్రకారం కుటుంబం పంట రుణాలురైతులకు న్యాయం జరగట్లేదని చాలామంది రైతులకు రుణమాఫీ జరగకుండా అన్యాయం జరుగుతుందనీ,అన్నం పెట్టే రైతులను చులకన చేయటం సరైనది కాదని వారు పేర్కొన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసి అమ్మపాలెం వ్యవసాయ భూములకు సాగునీరు అందించాలి జగన్నాథం చెరువు నుండి చిన్నగోపతి , అమ్మపాలెం సవిటి చెరువుకు సాగునీరు ఇవ్వాలి విజ్ఞప్తి చేశారు. పంట రక్షణ కోసం గ్రామ గ్రామాన వ్యవసాయ గోదాములు నిర్మించాలని దళారీలు పాలు కాకుండా రైతులకు పంటలు అమ్ముకునేందుకు మెరుగైన మార్కెట్ సౌకర్యం కల్పించాలని, ప%శీ%టలకు వైరస్ సోకి దిగుబడి రావటం లేదని మిర్చి పంట పై నల్లి,గుబ్బ సోకడం వల్ల పెట్టుబడి పెరిగి




దిగుబడి తగ్గిదని పండిన మిర్చి పంట ధర లేకపోవడంతో అప్పులు తీరే మార్గం లేక ఆందోలన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎక్స్ పోర్ట్ కు చర్యలు తీసుకోనీ రైతులను ఆదుకోవాలనారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వారు ప్రభుత్వా లకు విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఎస్ కే యం పిలుపుమేరకు ఈనెల 26వ తారీకు ఖమ్మంలో రైతుల మోటార్ సైకిల్ నిరసన ర్యాలీ ను కొణిజర్ల మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతు సంఘం సీనియర్ నాయకులు సిపిఐ కార్యదర్శి మణిగ కోటేశ్వరావు,రైతు సంఘం నాయకులు దేరం గుల లక్ష్మయ్య,గుణగంటి సరోజిని వెంకటేశ్వరరావు రావెళ్ళ సుబ్బారావు జడ వీరబాబు వెంకన్న తదితరులు పాల్గొన్నారు అమ్మపాలెం గ్రామ శాఖ అధ్యక్షులుగా జడ వెంకన్న కార్యదర్శిగా వెంపటి నరసరావు సహాయ కార్యదర్శిగా గుణగంటి సరోజిని ఉపాధ్యక్షులుగా భూక్య రామారావు కోశాధికారిగా బుక్కెలాలు కార్యవర్గ సభ్యులు బానోతు భాష తేజవతి శ్రీను జడ నాగరాజు వచ్చా పుల్లయ్య లను శాఖ మహాసభ లో ఏమిగ్రీవంగాఎన్నుకున్నారు.

## కాల్వ సుజాతను సన్మానించిన అభిమాన సంఘాల నాయకులు

వైరాసూర్యమేజర్ న్యూస్::-



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత దంప తుల పెళ్లిరోజు సందర్భంగా సుజాత అభిమాన సంఘ నాయకులు హైదరా బాదులో తమ నివా సంలో శాలువాతో ఘనంగా సన్మానించారు దంపతులకు వస్త్రాలను అందించారు కాల్వ సుజాత రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షులు గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శనివారం పుట్టిన రోజు జరుపుకుంటున్న కాల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలియజేశారు నిండా నూరేళ్లు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు మిట్టపల్లి నాగి మిట్టపల్లి రాఘవరావు మైలవరపు శ్రీనివాసరావు ఇల్లెందుల సందీప్ గుండెల రవికుమార్ బండారు కృష్ణారావు రాయల నాగేశ్వరరావు తాటికొండ రాము తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకకు ఆహ్వానం

ఖమ్మం (సూర్య బ్యూరో):



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున జాతీయ పతాక ఆవిష్కరణ వేడుక నిర్వహించనున్నారు. ఉదయం 8:15 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి.. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల బాధ్యులు, పార్టీ శ్రేణులు, ప్రజలు సకాలంలో హాజరై.. జయప్రదం చేయగలరు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:

ఏన్కూర్ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం అధికారులు ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మనోహరం నిర్వహించారు.. ఈ సందర్భంగా అధికారులు ఓటర్లతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయిత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ శేషగిరిరావు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సకినాల రమేష్, ఎస్సై ఉపాతుల్ రఫీ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మండలం వ్యవసాయ అధికారి నరసింహారావు, తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి, కొవ్వూరి నాగేశ్వరరావు, గుడ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా పోరాట సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

### -బంజారా క్యాలెండర్ తయారు చేయడం అభినందనీయం

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-






భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్ తిరుమలయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ చేతుల మీదుగా భారతీయ గోర్ బంజారా పోరాట సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం దమ్మాయిగూడెం గ్రామంలోని సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గిరిజనులంతా ఐక్యమత్యం తో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం భారతీయ గోర్ బంజారా పోరాట సమితి మండల అధ్యక్షుడు బాదావత్ రాందాస్ నాయక్ స్కూల్ ఉపాధ్యాయులు అయినటువంటి ఇంకోటా శ్రీనివాస్ శర్మ వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి తహసిల్దార్ పీవీ రామకృష్ణ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తిరుమలాయపాలెం తహసిల్దార్ పివి రామకృష్ణ అన్నారు శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అధికారులు సిబ్బంది హై స్కూల్ విద్యార్థులు కస్తూర్బాయ్ పాఠశాల, కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉన్నదని అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారాం రెడ్డి ఎంపీ ఓ సూర్యనారాయణ ఏపీవో నరసింహారావు కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపాల్ కె రామకుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి విజయ కుమారి అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిన్నగోపతిలో బట్టి పొగ్రాం

### సభ స్థలం పరిశీలించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..



సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వం నేడు గణతంత్ర దినోత్సవ రోజు లబ్ధి దారుల అంది చేందుకు ఆదివారం మండలం లోని చిన్నగోపతి గ్రామానికి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నారు. నిరు పేదలకు అందించే 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డ్ లబ్ధి దారులకు ఎంపిక అయిన నేపథ్యంలో సభను ఏర్పాటు చేస్తున్నారు.వైరా ఏం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్ చిన్నగోపతి స్కూల్ స్థలాన్ని అనువు గా వున్న దానిని అధికారులతో పరిశీలించారు.డి ఎల్ పి ఓ రాంబాబు,వైరా సి ఐ సాగర్,ఎంపీడీఓ రోజా రాణి,తహసీల్దార్ గట్టు.రాము,ఎంపీఓ రాజేశ్వరి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.